ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★★

Regd: A-394

File Copy
Director of Information and Public Relation, Hyd. A. P.

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110132

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అం॥ వరకు		
కంటాక్టు	కాలం అం॥కి	4-00
(100 అం॥ 12 నెలలు	,,	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 1 సంచిక: 302 :: సికిందరాబాద్, 5-8-1961 శనివారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

జిల్లాసహకారవిక్రయసంఘాలపరంగా మిశ్రమఎరువులతయారీ

ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వ్యవసాయ మంత్రి ప్రకటన

అమోనియా బ్లాక్‌మార్కెటు గురించి పరిశీలన జరుగుతున్నట్లు వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 4

మిశ్రమ ఎరువులు తయారీని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీల పరంచేసే ప్రతిపాదన ఒకటి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడించారు.

రాష్ట్ర విధానసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పేట బాబయ్య ప్రశ్నకు, జవాబు చెబుతూ, మిశ్రమ ఎరువులు తయారు చేసేందుకు లైసెన్సులు పొందిన వ్యాపారులు, అమోనియా ఎరువు విషయంలో బ్లాక్ మార్కెట్ జరిపినట్లు ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు.

అధికారులు వివిధ ప్రాంతాలలో ఆకస్మిక దాడులు జరిపి, ఎరువుల బస్తాలను స్వాధీనపరచుకున్నారు. అధికారులు స్వాధీన పరచుకున్న యీ సరుకును రసాయనిక పరిశీలనకు పంపామని, వారి నివేదిక అందటంతోనే, అవసరమయిన చర్యలు గైకొంటామని వారు తెల్పారు.

గత సంవత్సరం (1960-61)లో మిశ్రమ ఎరువులు తయారీ లైసెన్సుకై 129 మంది దరఖాస్తు చేయగా పదకొండుగురికి మాత్రమే లైసెన్సు మంజూరు చేసినట్లు అందులో రెండు సహకార సంఘాలు గూడా ఉన్నాయని వారు తెల్పారు.

తక్కావీరుణాలు

నీరుతోడే యంత్రాలు, ఆయిల్ ఇంజన్లు, యితర వ్యవసాయక యంత్రాలు కొనుక్కొనేందుకు రైతులకు తక్కావీరుణాలు మంజూరీకి ప్రభుత్వం ఒక నియమం పెట్టిందన్నారు. ప్రభుత్వంచే ఆమోదింపబడిన సంస్థపదనే ఆయాయంత్రాలు కొంటానే యీ రుణం లభించుతుందని వారానిబంధనను వివరించారు.

శ్రీ ప్రగడ కోటయ్యపై చర్య గైకొనాలి

శ్రీ జి. కోటయ్య ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 4

విధాన సభలో కాంగ్రెస్ మంత్రిపై తీవ్రమైన ఆరోపణలు చేసినందుకు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్యపై చర్య గైకొనాలని ఆంధ్ర రాష్ట్ర జాతీయ జేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కోటయ్య నేడొక ప్రకటనలో ఎ. పి. సి. సి. అధ్యక్షుని, కాంగ్రెస్ "పెద్దలను" కోరారు.

పూనాలో మంచినీటి సరఫరా పునరుద్ధరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 4

పూనా నగరంలో వరదలవల్ల మంచినీటి సరఫరా నిల్చిపోయిన ప్రాంతాలలో మంచినీటి సరఫరాను మెరుగు పరచడానికి అంక్లేశ్వర్ చమురు గనులకు పంపిన పంపు పెట్లను పూనా నగరానికి పంపడానికి చమురు సహజ వాయువుల కమిషన్ నిర్ణయించింది. మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థనను పురస్కరించుకుని కేంద్రగనులు, చమురుశాఖలమంత్రి చమురు సహజ వాయువుల కమిషన్ అధ్యక్షుడూ అయిన శ్రీ కె. డి. మాలవీయ పై నిర్ణయం చేశారు పూనా నగర అవసరాలను గూర్చి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించడానికి ఒక రష్యన్ నిపుణుడితోసహా ఇద్దరు సాంకేతిక శాస్త్రజ్ఞులను ఆ కమిషన్ పంపుతున్నది.

వైమానికశాఖ విమానానికి ప్రమాదం

పైలట్ సురక్షితంగావున్నట్లు వార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 4

భారత వైమానిక శాఖకు చెందిన ఒక శిక్షణ విమానానికి ఈరోజు ఉదయం సహారన్‌పూర్‌పద్ద ప్రమాదంసంభవించినది. పైలట్ ఫ్లయింగ్ ఆఫీసర్ ఆర్.ఎస్ రాణా మరణించగా ఉన్నారని అధికారవార్త.

ఎ.పి.సి.సి. కార్యాలయం

వచ్చే ఆదివారంనాడు పనిచేస్తుందట

హైదరాబాదు, ఆగస్టు 4

వచ్చే సాధారణ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని కోరుతూ దరఖాస్తులు స్వీకరించడానికి గాను ఎ. పి. సి. సి కార్యాలయం ఆగస్టు 6 వ తేదీ ఆదివారం నాడు ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు సాధారణ పనిరోజులలో వలెనే పనిచేయ గలదని తెలుస్తున్నది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింది బంజరు భూములు

నిషేధాన్ని తొలగించాలని గుంటూరు జిల్లా మహాసభ విజ్ఞప్తి

(స్వ. విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 4

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఉన్న బంజరు భూములపై గల నిషేధాన్ని వెంటనే తొలగించాలి. సర్వే పూర్తి అయిపోయి, రాళ్ళు నాటడం పూర్తి అయిపోయిన కాలువల క్రింద భూములకు పట్టాలను వెంటనే ఇవ్వాలి అని గుంటూరు జిల్లా బంజరు భూముల మహాసభ వారు ఈ క్రింది అంశాలుగల ఒక వినతి పత్రాన్ని కలెక్టరుగారికి సమర్పించారు.

ఆ వినతి పత్రంలో ఇంకా ఇలా ఉన్నది: కృష్ణా వ్యారేజి క్రిందగల భూములను బహిరంగ వేలంలో అమ్ముతామన్న మంత్రివర్గ నిర్ణయాన్ని 1919 జి. ఒ. ను వెంటనే రద్దు చేయాలి. బి ఫారం ఉన్నా లేకపోయినా వాస్తవమైన సాగుదార్లకందరికి పట్టాలనివ్వాలి.

అడవుల పెంపకానికి విరువయోగకుయిన భూములన్నింటిని పేదలకు అంచి సాగులోనికి తీసికొని రావాలి రెజర్వు ఫారెస్టు బంజర్లు జిల్లాలో అనేక వేల ఎకరాలున్నవి. ఇవి అడవుల పెంపకానికి గూడా పనికిరావనే అంశం గమనార్హం.

పొగుబు లాయికి అయి వ్యవసాయం పొగుచేస్తున్న చెరువు వాగు డొంక పోరంబోకులను నిషిద్ధ జాబితాల నుంచి తొలగించి, వానిని రెవిన్యూ బంజరులుగా మార్చాలి.

1961 అఖరులోగా బంజరులకు పట్టాలిచ్చే కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.

జిల్లాలోని బంజరులకు నీటి వసతులను కల్పించి సాగుదార్లకు ఎరువులు, వ్యవసాయ ఋణాలు ఇచ్చి, అధికోత్పత్తికి తోడ్పడాలి.

భూస్వాములకు కౌలు కివ్వబడిన బంజరు భూముల కౌలును వెంటనే రద్దుచేసి, వాటిని పేదలకు గుళుపా ఇవ్వాలి.

రాజకీయ బాధితుల పేరున భూములు పోగొట్టుకొన్న వారికి ప్రత్యామ్నాయంగా భూముల నిస్తామని చెప్పి, ఆ పనిని ఇంతవరకు చేయలేదు భూములు పోయిన వారికిచ్చిన వాగానాన్ని ప్రభుత్వం నిలబెట్టకోవాలి. భూములు మంజూరు చేయకుండా. లిస్టులో నిలచిపోయిన రాజకీయ బాధితులకు పేదల ఆక్రమణలో లేని భూములను మాత్రమే మంజూరు చెయ్యాలి.

ఈ వినతి పత్రంలో ఇంకనూ అనేక అంశాలు గలవు.

ప్రతిపక్ష నాయకులపై అవిశ్వాస తీర్మానం!

లక్నో ఆగస్టు 4

ఉత్తర ప్రదేశ్ విధాన సభలో స్పీకర్ నేడు ఒక స్వతంత్ర సభ్యుడికి ప్రతిపక్ష నాయకులపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించమని పిలుపు ఇచ్చి చమత్కరించారు.

గుప్త మంత్రి వర్గానికి వ్యతిరేకలుగా పోటీలిస్తు,జన సంఘ; కమ్యూనిస్టు సభలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై పరిశీలన జరపమము అనే విషయంపై సభలో చర్చ జరుగుతుండగా శ్రీ టి ఆర్. పుజారి అనే సభ్యుడు లేచి ప్రతిపక్ష నాయకుడు తమ విమర్శించవారంభించాడు.

సభ్యులలో కాంగ్రెస్ గెలవటానికి ప్రతిపక్ష నాయకులే కారణులని శ్రీ పుజారి అనగా స్పీకర్ జోక్యం చేసుకొని ప్రతిపక్ష నాయకులపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించమని పిలుపు ఇచ్చారు.

పరదేశ్యాతిన్న రాష్ట్రాలకు ప్రధాని సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 4

ఇటీవల వరదలవల్ల దెబ్బతిన్న ఆరు రాష్ట్రాలకు ప్రధాని నెహ్రూ తమ జాతీయ సహాయనిధి నుంచి మొత్తం రు. 1.5 లక్షలు విరాళమిచ్చారు. ఆ ఆరు రాష్ట్రాల పేర్లు ఇవి: మహారాష్ట్ర, కేరళ, ఒరిస్సా, మద్రాసు అస్సాం, మైసూర్. ఒక్కో రాష్ట్రానికి రు. 25 వేలు ఇచ్చారు.

తృతీయ ప్రణాళిక తుది ముసాయిదాపై గత గురువారంనాడు న్యూఢిల్లీలో నియోజనా భవన్‌లో ప్రణాళికా సంఘ అధ్యక్షుడైన ప్రధాని నెహ్రూ సంతకం చేస్తున్నప్పటి దృశ్యం. కేంద్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా (ప్రధాని కుడిప్రక్కన) కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌లను కూడా పై చిత్రంలో చూడవచ్చును.

ఆఫ్రికాఉమ్మడి మార్కెట్ స్థాపనకు యోచన

బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రికి తూర్పు నైజీరియా ప్రధాని వెల్లడి

లండన్, ఆగస్టు 4

ఆఫ్రికా దేశాలవారు తామొక ఉమ్మడి మార్కెట్‌ను ఏర్పాటు చేసుకోవాలని యోచిస్తున్నట్టు బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి డంకన్‌సాండీస్‌కు తూర్పు నైజీరియా ప్రధాని ఒక్పెరా నేడు చెప్పారు.

ప్రస్తుతం లండన్‌లో ఉన్న నైజీరియా ప్రధాని ఈరోజు ఉదయం డంకన్‌సాండీస్‌తో ఉమ్మడి మార్కెట్ ఆర్థిక సమస్యలపై చర్చలు జరిపారు

ఫ్రెంచి కూటమికి చెందిన దేశాలకు ఉన్నటువంటి సౌకర్యాలనే ఉమ్మడి మార్కెట్‌లో కామన్వెల్త్ దేశాలకు కూడా కల్పించాలని కోరవలసినదిగా అని బ్రిటిష్‌కు తాము సూచించామన్నారు. "ఒకవేళ బ్రిటిష్ ప్రయత్నం ఫలించని పక్షంలో మేము ఇదివరకే ఆఫ్రికా ఉమ్మడి మార్కెట్ స్థాపన గురించి ఆలోచిస్తూనే ఉన్నాం" అని ఆయన అన్నారు.

ఆఫ్రికా ఉమ్మడి మార్కెట్ పథకంలో ఐవరీకోస్ట్ ఒకటి తప్ప అన్ని దేశాలకు సభ్యత్వం లభించగలదని ఒక్పెరా అన్నారు.

సిబ్బంది ప్రవర్తనపై రహస్య నివేదికలు

విరమించే ఆలోచనలేదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 4

నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల ప్రవర్తనలకు సంబంధించి పై అధికారులు వ్రాసివుంచే రహస్య నివేదికల (కాన్ఫిడెన్షియల్ రిపోర్టు) పద్ధతిని ప్రభుత్వం విరమించబోదని ముఖ్య మంత్రి ప్రకటించారు.

లాంఛర్ విధాన సభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రశ్నకు జవాబు చెబుతూ ఈ పద్ధతి పరిపాలనా పాలనం వ్యవస్థలోని, ప్రజా అవసరాల ప్రయోజనాలదృష్ట్యా నేటి పరిస్థితులలో ఈ పద్ధతిని కొనసాగించటం అవసరమని యీ పద్ధతిని విరమించడం జరగదని వారన్నారు.

పరిపాలనా వ్యవహారాల సంస్కరణ సంఘం నివేదిక యింకా మంత్రి వర్గ ఉపసంఘం పరిశీలనలో ఉన్నదని వారు తెల్పారు.

న్యూయార్కు వస్తు

న్యూయార్కు, ఆగస్టు 4

ప్రారంభ దర	34.50
ముగింపు దర	34.55

కలకత్తాలో కుంభవృష్టి

కలకత్తా, ఆగస్టు 4

కలకత్తాలో ఈరోజు మధ్యాహ్నం భారీ వర్షంకురిసి నగరంలోని పల్లపు ప్రాంతాలు జలమయమైనాయి. నగరంలో రవాణా సౌకర్యాలకు అవరోధం ఏర్పడినది.

శ్రీ భూతలింగంకు విరాళాలసంఘ సభ్యత్వం

న్యూఢిల్లీ, ఆగస్టు 4

కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ ఖర్చు శాఖ కార్యదర్శి శ్రీ యస్. భూతలింగంను విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం సభ్యులుగా శ్రీ యస్. యస్. వాంచూ స్థానంలో భారత ప్రభుత్వం నియమించింది.

అవినీతిలో రికార్డు

లక్నో, ఆగస్టు 4

ఉత్తర ప్రదేశ్‌లో ఈ యేడు స్కూలు ఫైనల్, ఇంటర్మీడియేట్ పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులలో 985 మంది అవినీతి చర్యలకు పాల్పడుతూ పట్టుబడ్డారు.

15 పరీక్షా కేంద్రాలలో మర్యాదలు. పర్యవేక్షకులపై వేయి చేసుకోవటం వంటి సంఘటనలు కూడా జరిగాయి.

ఈ విషయాలను యు. పి. విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ రామస్వరూప్ యాదవ్ నేడు విధాన సభలో వెల్పారు.

వైద్య సిబ్బంది నిరసన వారం

ప్రత్యక్ష చర్యలు కూడా సంభవమని శ్రీ వెంకటస్వామి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4

రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య, వైద్య, దేశీయ వైద్యశాఖలకు చెందిన 20 వేలమంది సిబ్బంది ప్రమాద పరిహార భత్యం వగైరా సౌకర్యాలను కోరుతూ రేపటినుండి "నిరసన వారం" ప్రారంభింపనున్నారని, ఈ సిబ్బంది సంఘాల అధ్యక్షులు శాసన సభ్యులు శ్రీ జి. వెంకటస్వామి నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

వివిధ శాఖల సిబ్బంది కోరికలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసే పక్షంలో సమ్మె నోటీసు జారీ చేయవలసి వుంటుందని గూడా వీరి సందర్భంలో వ్యక్తీకరించారు.

సిబ్బంది కోరికలలో ముఖ్యమైనవి యివి అని శ్రీ వెంకటస్వామి తెలియజేశారు.

వైద్య ప్రమాద పరిహారభత్యం ప్రాతి పదిక వేతనంలో 40 శాతం వరకూ వుండాలి. జీవితానికి హాని కలించే వృత్తిలో వున్న సిబ్బందికి నెలకు రు 10 భత్యం యివ్వాలి. సాంకేతిక సిబ్బందికి అధికవేతనాలను ఏర్పాటు చేస్తూ, జీతాలను పునర్వ్యవస్థీకరించాలి. వైద్యాలయాలకు దాపులో వసతి గృహాలు నిర్మించాలి.

వైద్యాలయాల్లో, భోజన, విశ్రాంతి, తదితర వసతులు ఏర్పాటుచేస్తూ శాలల నెలకొల్పాలి. వృత్తి బరువు బాధ్యతల సహింపేటప్పుడు అంటుకున్న వ్యాధుల కారణంగా బాధపడే సిబ్బందికి పూర్తి జీతం యిస్తూ యితోధిక వైద్య, శుశ్రూష వసతులు కల్పింపబడాలి.

మహారాష్ట్రానికి చెందిన వైద్య ఆరోగ్యశాఖోద్యోగులకు వారి వారి ప్రాతిపదిక జీతాల్లో దాదాపు గుణశతం వరకూ ప్రమాద పరిహార భత్యం చెల్లించుతున్నదనీ, మన రాష్ట్ర ప్రభుత్వం యితర రాష్ట్రాల్లో ఈ సిబ్బందికి కల్పించబడిన సౌకర్యాలను పేర్కొనవలసిందని గత సంవత్సరం మే అరున ప్రభుత్వం ఉత్తరువులేసి ఉన్నప్పటికీ ఈ రోజు వరకూ ఏమీ ప్రయోజనం కల్గలేదనీ శ్రీ వెంకటస్వామి తెలియజేశారు ఈ విషయం యిలా వుండగా: పై ఉత్తర్వు వైద్యాలయ సిబ్బందిని కన్నా బిద్దం మిగతా శివ పేతిలో

అధికారభాష, కేంద్ర రెవెన్యూలో రాష్ట్ర వాటా, మద్యనిషేధం రద్దు

విధాన సభలో నేడు చర్చకు రానున్న ముఖ్య అంశాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 4

కేంద్ర రెవెన్యూలలో రాష్ట్రం వాటా హెచ్చింపు, ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధం రద్దు కొత్త ఖర్చు రూపు పథకం. తెలంగాణా ప్రాంతంలో కొన్ని భూముల అమ్మకం చట్టబద్ధం మొదలగు విషయాలపై విధాన సభ రేపు చర్చ జరుగగలదని భావించబడుతున్నది.

రేపు విధానసభ అనధికార కార్యక్రమాన్ని పరిశీలిస్తుంది. ఆగస్టు ఒకటవ తేదినాడు తీసిన బ్యాలెట్ ప్రకారం రేపటి ఎజెండాలో చేర్చబడిన అంశాలు ఈ విధంగా ఉన్నాయి.

శ్రీ పానిలాల్ గోపాల్ కృష్ణయ్య అంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టాన్ని ప్రతిపాదించడానికి సభ అనుమతిని కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బి. శంకరయ్య ఎస్టేట్ యాజమాన్యాల చట్టానికి సవరణ ప్రతిపాదించడానికి ఉద్దేశించిన బిల్లును అనుమతి కోరుతూ. అదే శాసన సవరణకు ఉద్దేశించిన మరొబిల్లును ప్రతిపాదించడానికి మరో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. వేమయ్య కూడా కోరుతూ ఇచ్చారు.

ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధం విఫలమైందని, అందువల్ల తెలంగాణాలోనూ మద్యనిషేధాన్ని విస్తరించడానికి బదులు ఆంధ్ర ప్రాంతంలోనే మద్యనిషేధాన్ని రద్దు చేయాలని కోరుతున్న ఒక తీర్మానం మునాయిదాను కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ధర్మబిక్షం ప్రతిపాదిస్తారు

ఖర్చు మూలాలను పెంచే విషయాలతో స్వతంత్ర పార్టీ ఉపనాయకులు శ్రీ పి. రాజగోపాల నాయుడు ఈ నాందారులకు ఎత్తులు ఇవ్వాలని శ్రీ గంజి వాగేశ్వరరావు కోరనున్నారు.

రాష్ట్రంలో బాలికల తొలి పాలిటెక్నిక్

నగరంలో ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఆగస్టు 4

రాష్ట్రంలో ప్రైవేటురంగంలో ప్రప్రథమంగా నెలకొల్పిన బాలికల పాలిటెక్నిక్‌కు నేటి సాయంత్రం హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రారంభోత్సవం జరిపారు.

తృతీయ ప్రణాళికా కాలంలో దేశంలో నెలకొల్పనున్న 80 సంస్థలలో యిది ఒకటి. నగర "ఎగ్జిబిషన్ సొసైటి" పేరణపై ఈ వ్యవస్థాపన జరిగింది ఇలాటి 8 సంస్థలు మన రాష్ట్రంలో నెలకొల్ప బడనున్నవి. ప్రైవేటు రంగంలో జరిగిన ఈ ఒక సంస్థనేకాక ప్రభుత్వ రంగంలో మరి రెండు గూడా స్థాపింప బడనున్నవి.

ఈ నూతన సంస్థ నిర్వహణ వ్యయంలో 60 శాతం భారత ప్రభుత్వం భరించుంది. మిగిలిన భారాన్ని "ఎగ్జిబిషన్ సొసైటి, రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం పంచుకుంటాయి.

రేడియో ఎలక్ట్రానిక్స్, నిర్మాణశిల్పంలో డ్రాఫ్ట్‌మన్ కోర్సు, కామర్సులో డిప్లమా కోర్సు ఈ సంస్థలో బోధింపబడే విషయాలు. ప్రస్తుతం 150 మంది విద్యార్థినులను తీసుకున్నారు.

ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి భారత పారిశ్రామికరణ మహోద్దేశాన్ని వివరిస్తూ సాంకేతిక విద్యా నిపుణుల అవసరాన్ని వివరించారు. సాంకేతిక విద్య స్త్రీలకు గూడా విస్తరించటంలో ముఖ్యోద్దేశ్యం, కొన్ని పరిశ్రమల్లో అంటే గడియారాలు, టెలిఫోన్లు తయారీ మొదలైన వాటిల్లో పురుషులకంటే స్త్రీలే మరుకుగా పని చేయగలరనే అభిప్రాయమేనని గూడా శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

ఎగ్జిబిషన్ సొసైటి మాజీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, ప్రస్తుత అధ్యక్షులు అరికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గూడా ఈ సందర్భంలో ప్రసంగించారు.

పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి శ్రీ అల్లూరిసత్యనారాయణ రాజు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పాలిటెక్నిక్ గవర్నర్ల అధ్యక్షులు శ్రీ యల్. యస్. ప్రసంగిస్తూ ఈ సంస్థను అటు భారత సాంకేతిక విద్యామండలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయని స్పష్టీకరించారు.

రాష్ట్రపతి ఆరోగ్యం మరింత మెరుగు

న్యూఢిల్లీ, ఆగస్టు 4

భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్న వైద్యులు, వారి ఆహార విషయంలో కొదిగా మార్పులు చేశారు. ప్రతి రెండు గంటలకూ వారికి ఆహారం యిచ్చారు పథ్యం, పానం విషయంలో దిన క్రమేణవారు స్వల్పగా పరిణమిస్తున్నదని నూచించారు.

రాష్ట్రపతి భవనం నుండి వస్తున్న వార్తల ప్రకారం రాజేంద్రబాబు ఆరోగ్యం రోజురోజుకి బాగు పడుతున్నట్లు తెలుస్తోంది. వగలంతా వారు మనమలు, ముద్దు మనమలతో కాలం గడుపుతున్నారట. అప్పుడప్పుడు వారి గదిలోనే అటూ యిటూ తిరుగుతున్నారట.

రాష్ట్రపతి గత రెండు వారాలుగా వార్తా పత్రికలు చదవటం లేనందున తమ సిబ్బంది దిన పత్రికలు తడవగా వింటున్నారట.

ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాష్ట్రపతిని పరామర్శించారు.

ఉదకమండలంలో సినిమా పరికరాల ఫ్యాక్టరీ

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి వెల్లడి

మచిలీపట్టణం, ఆగస్టు 4

ఉదకమండలంలో 8 కోట్ల వ్యయంతో ఒక సినిమా పరికరాల ఫ్యాక్టరిని నెలకొల్పటానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించినదని కేంద్రపనులు, గృహనిర్మాణ, పరపరాలశాఖల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడిక్కడ అన్నారు.

ఆంధ్ర జాతీయకళాశాల యాజమాన్య సంఘంవారు నిర్వహిస్తున్న ఒక వారాంతరామిక స్కూలులో ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ గోపాలరెడ్డి పై విషయం చెప్పారు.

బిమల్‌కుమార్ ఘోష్ మృతి

కలకత్తా, ఆగస్టు 4

ప్రముఖ అర్థికశాస్త్రవేత్త లోక్‌సభ సభ్యుడు అయిన శ్రీ బిమల్‌కుమార్ ఘోష్ నేడిక్కడ మృతినొందారు. ఆయన వయస్సు 56.

పంచాంగం

శనివారం

5 ఆగస్టు, 1961

శ్రీ ప్లవ సం॥ర ఆషాఢ బహుళ దశమి తెల్లవారుజామున 5-54వరకు కృత్తిక ఉదయం 10-50 వరకు వర్జ్యం రాత్రి 3-50 మొదలు 5-32 వరకు.

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు కొని పెరుగుదల, వస్త్రి నూలు తేజి, నూనెదినుసులు తేజి, పసుపు తేజి, బెల్లం. చింతపండు మార్పు లుండవు. ధాన్యాలు అవరాలు చురుకుగా ఉండును.

రైతులకు :- మధ్యాహ్నం వరకు మంచిది కాదు. సాయంత్రంవరకు వృద్ధికి, చెట్లు నాటుటకు, కోతలకు మంచిది.

మంచి చెడ్డలు :- ప్రయాణాలకు, శుభకార్యాలకు, విద్యావ్యాసంగాలకు దస్తావేజులు పూర్తిచేయుటకు, వస్తువాహనాలు కొనుటకు, గవర్నమెంటు పనులు పూర్తిచేయుటకు, వివాద పరిష్కారాలకు, నూతన ఉద్యోగ ప్రవేశములకు మంచిది

అదృష్ట సంఖ్యలు 7-4-5

ఆంధ్రభూమి

శనివారం ఆగస్టు 5, 1961

ఆంధ్ర జాతీయ కళాశాల

ఆంధ్ర జాతీయ కళాశాల భారతీయ సంస్కృతికి ఆలయంగా, లలిత కళలకు నిలయంగా వెలిసి నాలుగు దశాబ్దాలు విలసిల్లినది. ఆంధ్రుల ఉత్సాహానికి, ఉద్యోగానికి, జాతీయాభిమానానికి చిహ్నంగా నర్తిల్లినది. అర్ధ శతాబ్దము జాతీయ చరిత్రను క్షణ క్షణం జ్ఞాపకం చేస్తూ మన స్వాతంత్ర్య పోరాటానికి స్మారక చిహ్నంగా ప్రకాశమన్నది. సార్థక నామంగల విద్యా సంస్థ ఆంధ్ర జాతీయ కళాశాల ఈవిద్యా సంస్థ స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విశదం చేసినట్టు, 'జాతీయ విద్య' అనేది లేదు. కాని జాతికి ప్రయోజనకారి కాగల, జాతీయాభిమానాన్నికల్గిరిచగల విద్య జాతీయ విద్య అనేభావంతో భారతీయులు స్వాతంత్ర్య సంపాదనకు పోరాటంసాగిస్తున్న రోజుల్లో ముగ్గురు మహా నాయకులు బందరులో ఈజాతీయ కళాశాలను స్థాపించారు.

పరప్రభుత్వ పర్యవేక్షణ క్రింద నడుస్తున్న పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులు అభ్యసించే విద్య పరాధీనతను బలపరుస్తూ దాస్యాన్ని దృఢపరుస్తూ వుండగా, ఆత్మ గౌరవాన్ని జాతీయాభిమానాన్ని విద్యార్థుల్లో కలిస్తూ యువతీ యువకులను విద్యావంతులుగా తయారు చేయగల విద్యా సంస్థలు అవసరం అని డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య, శ్రీయుతులు కోపల్లె హనుమంతరావు, ముట్నూరి కృష్ణారావు గార్లు ఈ "ఆదర్శ విద్యా సంస్థ" ను స్థాపించారు.

ఆంధ్రరాష్ట్రం నాలుగు చెరగులకు జాతీయభావాన్ని ప్రసారం చేసిన విద్యా సంస్థ శ్రీ దిగువర్తి రామస్వామిగారన్నట్లు గుర్తించడానికి వీలుగానంతగామారిపోయి వుండ వచ్చును. కాలంలో కలిగినమార్పులు ఈకళాశాలలోనూ కలగడం సహజం. అందువల్ల ఈ విద్యా సంస్థ స్వభావం స్వరూపం ఎంతో మార్పు చెందినా, సంప్రదాయం స్థిరపడి పోయింది. విద్యా లోకంలో ఆంధ్ర జాతీయ కళాశాలకు ఒక ప్రత్యేకత లేక పోయినా ఒక విశిష్టత వుంది. కాలానికి ఆ విశిష్టతపై ఉండగల ప్రభావం పరిమితమైనది మనుగడ నిమిత్తం ప్రత్యేకతను త్యాగంచేయవలసి వచ్చినా ఇంతకాలం విశిష్టతను నిలుపుకోకలిగింది. అందుకు కళాశాల పాలకమండలిని ప్రధానాధ్యాపకులుగా వున్న శ్రీయుతులు కాటూరి వెంకటేశ్వరరావు, కోలవెన్నురామకోటేశ్వరరావు, దిగువర్తి రామస్వామి, యస్., జి. టి. పరదాచారి ప్రభృతులు బాధ్యులు. కేవలం విద్యా వేతనలనుగాక, ప్రజా సేవలో ప్రసిద్ధులైన వారిని కళాశాలల్లో ప్రధానాధ్యాపకులుగా నియమిస్తే విద్యా సంస్థలు సంఘర్షణరంగాలు కాకపోవచ్చును.

డాక్టర్ రాధాకృష్ణన్ 'జాతీయవిద్య' పరమావధిని స్వరూపాన్ని వివరించారు. కళాశాల స్వర్ణోత్సవాలకు వాగ్రరథోత్సవం చేస్తూ, అటి విద్యను బోధించడానికి అర్హులైన వారిని, సమర్థులైనవారిని నియమించవలసి వుంటుంది. ఆంధ్ర జాతీయ కళాశాల అస్వతంత్ర భారతదేశంలో స్వాతంత్ర్య సమర నిర్మాణానికి బీజములను తయారు చేసినది, స్వతంత్ర భారతంలో జాతీయావసరాలను తీర్చగల విద్యార్థులను తయారుచేయగల అధ్యాపకులను తయారు చేయగలదని ఆశించవచ్చును. ఆ సంస్థ అభివృద్ధి ఆంధ్రులందరి బాధ్యత. ఆ బాధ్యతను ఈ స్వర్ణోత్సవాలు తెలియచెప్పుచున్నవి.

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మణ్‌పై ప్రగడ కోటయ్య ఆరోపణలు

ధనదుర్వినియోగం, అక్రమ ఆర్జనలకు సంబంధించి విధానసభకు సమర్పించిన వివరాల సంగ్రహం

రాష్ట్ర లఘు పరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌పై కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య అవినీతి, ధన దుర్వినియోగం, ఆశ్రిత పక్షపాతములాంటి తీవ్రమైన ఆరోపణలను గత 27 తేది విధానసభలో గావించారు.

ఈ ఆరోపణలకు సంబంధించిన పత్రాలనన్నింటిని సభకు సమర్పించాలని సభాపతి గావించిన ఆదేశమును పురస్కరించుకొని, శ్రీ కోటయ్య సంబంధిత పత్రాలనన్నింటిని సభకు సమర్పించారు, వారు సభకు నివేదించిన పత్రాలలోని సంగ్రహ వివరాలు ఇవి :

1. హైదరాబాదు చేనేత పారిశ్రామికుల కేంద్ర సహకార సంఘం కార్యకలాపాలు, స్థితిగతులపైన ఆడిటర్లు తయారు చేసిన నివేదిక.

2. 25-1-60 తేదీ గల రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా లేఖ.

3. పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య కార్యక్రమాలపై సహకార సంఘాల శాఖ పబ్లిసిస్ట్రార్ శ్రీ బి. వి. మల్లరామయ్య సమర్పించిన 19.9.57 తేదీగల నివేదికలోని కొన్ని పేరాలు.

4. పారిశ్రామిక సహకార సంఘాలకు కల్పించే పరపతి సౌకర్యాలపైన కుటీర పరిశ్రమల హైదరాబాదు శాఖ జాయింట్ డైరెక్టర్ సమర్పించిన ఉత్తర ప్రత్యుత్తరాలు.

హైదరాబాదు చేనేత పారిశ్రామికుల కేంద్ర సహకార సంఘ కార్యకలాపాలపైన ఆడిటరు సమర్పించిన నివేదికలో ఆ సంఘం స్థితిగతులు హీన స్థితిలో వున్నట్టు వెల్లడయింది. అకౌంట్లను వ్రాయకపోవడం, అకౌంట్లలో అవకతవకలు, రిబేట్లకు సంబంధించిన అవకతవకలు, పెన్సునిధి పథకాలకు సంబంధించిన బాకాలను వ్రాయకపోవడం పెద్ద పెద్ద మొత్తాలు డైరెక్టర్లు తీసుకోవడం, ఉద్యోగుల నియామకంలో పక్షపాతం చూపించడం - వాటిల్లో కొన్ని. ఆ సంఘాధ్యక్షుడైన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీపైన తీవ్రమైన ఆరోపణలను ఈ నివేదిక చేసింది.

నివేదికలోని అంశాలు

"నేత పత్రిక"

జంటనగరాలలో అన్ని సినిమా థియేటర్లలోనూ సినిమా స్లయిడులను ప్రదర్శించే ఉద్దేశ్యంతో "మెసర్స్ సన్‌రైజ్ అర్ట్ కన్సరన్" వారికి ఇవ్వమని నేతపత్రిక సంపాదకుడు శ్రీ టి. ఎల్ హరిప్రసాద్ రావుకు అడ్వాన్సు ఇచ్చారు.

శ్రీ హరిప్రసాద్‌రావు అధ్యక్షుణ్ణి రోజూ కలుసుకొని కాజా పరిణామాలను గురించి ఆయనకు ఎప్పటికప్పుడు తెలియపర్చవలసి వున్నదని రికార్డుల వలన తెలుస్తున్నది. రు. 1,410-12-9 మేరకు ఆయన ధనాన్ని దుర్వినియోగం చేశారు నేతపత్రిక సంపాదకుడు చేసిన ఈ అవక తవకలను గురించి పోలీసులకు 10-1-1958న సంఘం ఫిర్యాదు చేసింది. అకౌంటు పుస్తకాలను, ఓచర్లను సబ్‌స్పెక్టరు 11-8-1958 న తనిఖీచేసి ఆ వివరాలను ఓచర్లను సమర్పించమని అడిగారు.

24-4-58 వరకు వాటిని సబ్‌స్పెక్టర్‌కు అందజేయలేదు 15-5-58 న సబ్‌స్పెక్టర్‌కు ఫైలును అందజేశారు. కాని, ప్రముఖమైన పేపరొక్కటి లేదు. సంహాధ్యక్షుడు, కార్యదర్శివంటి బాధ్యతగల అధికారుల వద్ద వుంచబడిన ఫైల్‌లోనుంచి పేపర్లు ఎల్లా గల్లంతయ్యాయో అనూహ్యంగానే వుంది. శ్రీ హరిప్రసాద్ రావు అధ్యక్షుని ఉపగ్రహం అనినా అభిప్రాయం. ఇటువంటి గత చరిత్ర గల్గిన శ్రీ హరిప్రసాద్ రావును వుసు చౌటుప్పల జాతీయ విస్తరణ బ్లాకులో సోషల్ ఎజుకేషనల్ అర్థనైజర్‌గా నియమించడం మరింత ఆశ్చర్యకరంగా వుంది.

శ్రీ కొండాలక్ష్మణ్ తీసుకున్న సిటింగ్ ఫీజు

సంఘాధ్యక్షుడైన శ్రీ కొండా లక్ష్మణ్ విధానసభ ఉపసభాపతి కూడాను. ఈ పదవి ద్వారా ఆయనకు నెలకు రు. 500 జీతం రవాణా ఖర్చుల నిమిత్తం రు. 250 భత్యం ఇస్తున్నారు. నెంబర్ 38984 - ఎ 1/కో ఆప్ - 57.5 తేది 21-8-1957 మెమొరాండంలో హైదరాబాదు కేంద్ర భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుని హోదాలో తీసుకుంటున్న సిటింగ్ ఫీజును అర్థికమంత్రి తీసుకోరాదని ప్రభుత్వం అభిప్రాయపడింది ఉపసభాపతి మంత్రులతో సమానమైన వాడా, హైదరాబాదు చేనేత కార్మికుల సంఘం నుంచి శ్రీ కొండా లక్ష్మణ్ తీసుకున్న సిటింగు ఫీజు అయినప్పటికీ ఈ ఉపసభాపతి పదవికి ఇవ్వబడ్డ జీతం చేస్తుందా అన్న అంశాలను పరిశీలించాలి.

ప్రభుత్వం నుంచి రు 750 వున్నుకుంటూ సిటింగ్ ఫీజును పొందడానికి శ్రీ లక్ష్మణ్ ప్రభుత్వాను మతిని పొందారా అన్న అంశాన్ని ఆయనకే అడిగి ముందర తెల్సుకోవాలి.

3 అధ్యక్షుని కార్యాలయం

నెలకు రు. 150 పైన ఒక గుమాస్తాను నెలకు రు. 41.80 పైన ఇద్దరు టైపిస్టులను అధ్యక్షుని కార్యాలయంలో నియమించారు.

దీనివలన నెలకు రు 238 ఖర్చు అవుతుందే ది. సంవత్సరానికి రు 2,796 ఖర్చు అవుతూ వుండేది. ఈఖర్చు అనవసరం. సంఘంఖర్చుల పైన అధ్యక్షుడు ఎన్నో వార్తా పత్రికలను దినపత్రికలను వారపత్రికలను తప్పించు కుంటూ వున్నారు చదివిన అనంతరం ఈ పత్రికలను సంఘానికి వాపస్ చేయడంలేదు. అలాచేస్తే వాటిని చిత్తు కాగితాలుగా అమ్మి వాటికయిన ఖర్చులో 30 శాతాన్ని రాబట్టుకోవచ్చు. తన ఆర్థిక పరిస్థితి బలహీనంగా వుందని గుర్తించి అధ్యక్షుని కార్యాలయం సిబ్బందిని కొంత తగ్గించి ఖర్చు తగ్గించడం సంఘానికి మంచిది.

హైదరాబాద్ చేనేతకార్మికుల కేంద్ర సంఘం అధ్యక్షుడుగా వుంటున్న శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీయే నేత సహకార నూలువడుకు మిల్లుకుకూడా అధ్యక్షుడుగా వుంటున్నారు పారిశ్రామిక సంఘాల సమాఖ్య కార్యదర్శిగా వుంటున్నారు. శ్రీ కొండాలక్ష్మణ్ ఇంట్లోపనిచేసే నిమిత్తం అనస్థలు కూడా సిబ్బందిని నియమించాయేమో నాకు బాగా తెలియదు ఈ సందర్భంలో అవసరమైన దర్యాప్తును రహస్యంగా జరిపించాలని నేను కోరుతున్నాను.

అకౌంట్ల అవక తవకలు:

నారాయణపేట సబ్ మార్కెటింగ్ ప్రాంతీయ కేంద్రంలో అకౌంట్లను పరిశీలిస్తే చేనేత కార్మికుల సంఘం కాతాలను డెబిట్ కాలంలో వేసి, మాస్టర్ వీవర్ల కాతాలను క్రెడిట్ కాలంలో వేసినట్టు తెలుస్తుందనిసీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ తమ నివేదికలో పేర్కొన్నారు. ఇటువంటి పద్ధతివలన అకౌంటను తారుమారు చేసి చేనేత కార్మికుల సహకార సంఘాలనుంచి స్టాకులను కొన్నట్టు చూపించడం జరిగిందా వాస్తవంలో ఇలా జరుగదు

రాయచూర్ సేల్స్ ఎంపోరియం అకౌంట్లలో కూడా కొన్ని అవకతవకలున్నట్టు సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ వెల్లడించారు.

తప్పులు- అవకతవకలు

భారతదేశంలో అన్ని ప్రాంతాలలోనూ సంఘ డిపోలున్నాయి. వాటి నిధులను పరిక్షించడానికి తగు చర్యలను తీసుకోలేదు. పరిపాలనా వ్యవస్థ వికేంద్రీకృతమయి వుండడంవలననూ, బ్రాంచీలకు స్వతంత్ర ప్రతిపత్తి వుండటంవలననూ ఆ బ్రాంచిల ఉద్యోగులు నిధులను స్వార్థప్రయోజనాలకు వినియోగించుకోవడం కేంద్రీ సంఘానికి ఈ న్యవహారాలు తెలియక పోవడం జరుగుచున్నది.

ప్రభుత్వ ఋణాల వినియోగం

ప్రభుత్వ నిధులనుంచి, సెన్సునిధి నుంచి 30-6-1957 వరకూ హైదరాబాద్ చేనేత కార్మికుల కేంద్ర సహకార సంఘానికి రు. 23.47 లక్షల మేరకు అడ్వాన్సులు ముట్టాయి. డైరెక్టరు కాని, ప్రాంతీయ అధికారులకు కాని తెలిసిన వర్తకులకు, మాస్టర్ వీవర్‌లకూ పెట్టుబడని సమకూర్చడానికి గాను నిధులలో పెద్దమొత్తాన్ని వినియోగించుకొన్నట్లు తెలుస్తుంది.

అమ్మకాలను ఋణాల రూపేణా భారీగా జరిపి, వాటిని సగదు అమ్మకాలుగా అకౌంటలో చూపుతున్నారు. ఆ సంవత్సరాంతానికి వర్తకులు తదితరులు దగ్గర రు. 2.41 లక్షలు పేరుకు పోయినట్టు తెలుస్తున్నది. ప్రభుత్వం ఋణాల రూపేణా ఇచ్చిన అడ్వాన్సులలో రు. 2 లక్షలను వర్తకులకు పెట్టుబడులుగా ఇచ్చినట్టు కూడా తెలియగలదు.

డైరెక్టరులు—ఉద్యోగుల సంబంధాలు

డైరెక్టరులతో బంధుత్వం వున్న ఉద్యోగులు ఇదరు సంఘంలో పని చేస్తున్నారు దర్యాప్తు జరిపి నేను తెలుసుకొన్నాను.

1. శ్రీ యస్. రామచంద్రులు. ఈయన చంగా సేల్స్ ఎంపోరియం మేనేజరు ఈయన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీగారి - అనగా శ్రీ కొండా లక్ష్మణ్ సోదరుని భర్త.

2. శ్రీ ఎస్. నారాయణరావు. కేంద్రీ కార్యాలయంలోని వ్యాపార విభాగంలో గుమాస్తా - ఉపాధ్యక్షుడు శ్రీ విఠల్ రావు పాదరక్షలు బంధువు.

పరిపాటి అధ్యక్షుడు, ఉపాధ్యక్షులకు సన్నిహిత బంధువులని స్పష్టంగా తేలింది. శ్రీ ఎస్. రామచంద్రులను సంఘంలో మొట్ట మొదట గుడ్సు గుమాస్తాగా నియమించారు. 12-3-58 న ఆయనకు రు. 5,000 లను పోగొట్టుకొన్నారు. కేసు దొంగతనం జరిగినట్టు రికార్డులు చెబుతున్నాయి.

మాలు కొళ్ళను తీసుకోవడ నిమిత్తం ఇంతపెద్ద మొత్తాన్ని అదున పేజీలో వుంచుకొన్నట్టు ఫైల్‌లో వ్యాకాదు. అయితే ఆ రోజున చెల్లించిన రవాణా ఖర్చుల మొత్తం రు. 1,600 మాత్రమే. అవసరంలేనంత పెద మొత్తాన్ని ఆయనకు ఇచ్చిన పరిస్థితులేమిటి? పరిశీలన జరుగలేదు పోయిన మొత్తాన్ని రాబట్టుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోలేదు.

అనివార్య పరిస్థితులలో దొంగతనం జరిగినట్లుగా గుర్తించి ఆ మొత్తాన్ని తిరిగిరాని అప్పుగా అకౌంట్లలో వ్రాయాలని శ్రీ ఎమ్ రామచంద్రుల నుంచి రావలసిన మిగతా డబ్బును రాబట్టుకోవాలని 6-2-54 న ఉపసంఘం నిర్ణయించింది. ఆయన 8 370-3-11 బాకిపడారు. సెంట్రల్ వేర్ హౌస్‌లో ఆయనను నెలకు రు. 100 జీతం మీద అప్రెంటీసుగా నియమించి బాకీ మొత్తాన్ని వాయిదాల పద్ధతిన జీతంలో మూడవవంతు నెల నెలా మినహాయించు కోవడం ద్వారా రాబట్టుకోవాలని వ్యాపార సంఘం 28-7-55 న నిర్ణయించింది అయితే అవాయిదాలను సక్రమంగా రాబటుకోలేదు ఈతేదికి ఆయన సంఘానికి బాకీపడ్డ మొత్తం 6,644-11-6. ఈ మొత్తాన్ని తిరిగిరాని అప్పుగా పరిగణించవలసి వుంటుంది.

అధ్యక్షుని బంధువవ్వడంవలన ఆయనను చందా సేల్స్ ఎంపోరియం మేనేజర్‌గా నియమించారు. ఈ ఎంపోరియంను బొంబాయి రాష్ట్రంలో 1957 58 సంవత్సరంలో సాపించారు.

7 రిబేటులను గురించిన అవకతవకలు

చేనేత కార్మిక సహకార సంఘాలు రాష్ట్రేతర ప్రాంతాలనుంచి దిగుమతి చేసుకొన్న బట్టల అమ్మకంపై రిబేటు ఇవ్వరాదని ఆంధ్రప్రదేశ్ వాణిజ్యం పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ ఆదేశించారు బొంబాయి, నిజామాబాదులోని ఎంపోరియంల అకౌంటను తనిఖీ చేసిన సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆడిటర్‌పై నిబంధనను ఉల్లంఘించి ఎంపోరియంలు రిబేటు ఇచ్చాయని వెల్లడించారు. ఆ ఎంపోరియంలలో అమ్మకమైన గుడ్డలు సోలాపూర్, వాగపూర్ తదితర ప్రాంతాలనుంచి దిగుమతి చేసుకున్నవే మార్కెట్‌లో కొన్నబట్టలకు రిబేటు ఇవ్వకూడదని విస్పష్టంగా నిర్దేశించినా సంఘ సభ్యులు కాని వర్తకుల వద్దనుంచి మాస్టర్ వీవరవద్దనుంచి సంఘం ఖాళీగా బట్టలు కొంది. సహకార సంఘాలు కాక ఇతర సంస్థలనుంచి 1956-57 సంవత్సరంలో రు. 5,75 292-11-0 విలువగల బట్టలను సంఘం కొంది. రు. 63, 250 మేరకు రిబేటువుంది. ఇది సమర్థనీయం కాదు 30-9-56 వరకూ ఒకసారి దీపావళికి ఒకసారి ప్రత్యేక రిబేటులు ఇవ్వడానికి ప్రభుత్వం అనుమతించింది ఈ కాలంమధ్య అనగా 1-10-56 నుంచి 19-10-56 వరకూ ప్రత్యేక రిబేటుఇచ్చి లోటును తన నిధులనుండి భర్తీచేసుకోవాలని సంఘం నిర్ణయించింది. కొనుగోలుదార్లకు ఇచ్చిన రిబేటు, ప్రత్యేక రిబేటులను బిల్లులలో సంఘం నమోదు చేయక లోటును భర్తీచేయడానికి అదనపు మొత్తాలను కావాలని కోరిందని అకౌంట పరిశీనవలన తేలింది

రిజర్వుబ్యాంకులేఖ

హైదరాబాదు చేనేత కార్మిక కేంద్ర సహకారసంఘ ఆర్థిక పరిస్థితిని పరిశీలించిన అనంతరం రిజర్వు బ్యాంకు ఇలా వ్రాశాకటించింది:

"30-6-57 నాటికి సంఘనిధులు రు. 11.44 లక్షలు. ఈ మొత్తంలో వాటాలపెట్టుబడి రు. 9.04 లక్షలు, రిజర్వునిధి రు. 2 40 లక్షలు. 1952-53 సంవత్సరంనుంచీ ఈ సంఘం నష్టం మీదనే నడుస్తున్నది. 30-6-57 నాటికి రు. 8.01 లక్షల నష్టం తేలింది. 1957-1958; 1958-59 సంవత్సరాల బేలన్స్ షీటులను (అడిట్ చేయనివి) పరిశీలించగా సంఘానికి అదనంగా వరుసగా రు. 1.81 లక్షలు, రు. 86 లక్షలు నష్టంవచ్చినట్లు తేలింది. అందువలన నష్టం వచ్చినమొత్తం (30-6-57 నాటికి) రు. 10.68 లక్షలు. అమ్మకం పన్ను క్రింద రు. 2057 లక్షలు చెల్లించవలసి వున్నది. ఈ మొత్తాన్ని వేలన్సుషీటులో చూపెట్టలేదు. పైగా పాలన్సీ కలుపు కుంటే రు. 13.90 లక్షల మేరకు వున్న నిధులు తుడిచి పెట్టుకు పోయాయి. ప్రభుత్వంకాని, రిజర్వు బ్యాంకుకాని ఆర్థిక సహాయం చేసినా సంఘానికి ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నాము. ఆ సంఘం ఏ విధంగా పని చేస్తున్నదో పూర్తిగా పరిశీలించి పని చేస్తేనేకాని ఇబ్బందులు పోవు. ఆ సంఘానికి మరిం ఆర్థిక సహాయం చేసేముందు ఆ సంఘకార్యకలాపాలను సహకార సంఘాల రిజిస్ట్రార్ సరిచేయాలని మేము కోరుతున్నాము.

ఈ సంగతి మూసివేయడం ఆంధ్ర చేనేత కార్మిక కేంద్ర సహకార సంఘాన్ని యీ పత్తు ఆంధ్ర ప్రదేశ్‌కూ విస్తరింప చేయాలి.

తనిఖీ వివరాలు

పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య కార్యకలాపాలను గురించి సహకార సంఘాలశాఖ సబ్ - రిజిస్ట్రార్ దర్యాప్తు జరిపి సమర్పించిన నివేదికలోని కొన్ని అంశాలు :

1. పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య అధ్యక్షుడుగా 11-9-55 న శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నికైనారు.

2. 15 నెలల అనంతరం 20-12-1956 న జరిగిన పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య సర్వసభ్య సమావేశంలో శ్రీ కొండా లక్ష్మణ్‌కు ఆయన కార్యదర్శి పదవిని స్వీకరించినప్పటి నుంచీ రు. 250లు నెల నెలా గౌరవ భృతిగా ఇవ్వాలని తీర్మానించారు. ఈ తీర్మానం ప్రకారం 9-1 57 న ఆయనకు రు. 3,750 ఇచ్చారు. అంటే గత 15 నెలలకు కూడా గౌరవభృతి ఇచ్చారన్న మాట

30-9 57 వరకూ ఆయన ఈ భృతిని తీసుకుంటూనే వున్నారు. 1-10-57 నుంచీ మానివేశారు 1-10-55నుంచీ 30-9-57 వరకూ (24 నెలలకు) ఆయన మొత్తం రు. 6 000లను తీసుకొన్నారు.

11-8-1960 తేదీగల పరిశ్రమల శాఖ జి.వో. ఎమ్. ఎస్ నెం. 807లో రు. 2,00 000 లను ప్రభుత్వం మంజూరు చేసింది.

ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ సహాయం చేసిన వాటికాక తదితర కుటీర పారిశ్రామిక సహకార సంఘాలకు ఋణాలిచ్చేందుకుగాను 1959-60 సంవత్సరానికి ఈ మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది

12-8-60 తేదీగల నెం 2888పరిశ్రమలు హెచ్ / 1-60 ఉత్తర్వులో ఆంధ్ర ప్రాంతంలోని ఆరు కుటీర పారిశ్రామిక సహకార సంఘాలకు శాఖ 12000 లను కుటీర పరిశ్రమల పారిశ్రమిక సహకార సంఘాల జాయింట్ డైరెక్టర్ మంజూరుచేశారు 18-8-1960 తేదీగల నంబర్ 2288 పరిశ్రమలు హెచ్. 1-59ఉత్తర్వులో పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్యకు రు. 1,88 000 లను మంజూరు చేశారు.

ఈ ఆరోపణలకు సంబంధించి శ్రీ లక్ష్మణ్ జవాబు చెప్పుకోడానికి సభాపతి ఆగస్టు 7 తేది నిర్ణయించారు.

ఆకాశవాణి

ఆదివారం

6-8-61

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

ప్రసారము 1

ఉ॥ 6-30* సుప్రభాత్ 6-35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-00తెలుగులో వార్తలు 7-15 అమరవాణి 7-30 శ్యామలాదేవి : భజన్ దేవి 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమునవార్తలు 8-15 హిందీలోవార్తలు 8-30 ఇండియన్ మార్కెట్యూస్ 8-35 సుబద్ధసంగీత్ 8-45 పిల్లలకు పాటలు 9-00 'బచ్చోంకేలియే' పిల్లలకు 9-30 ప్రసారసమాప్తి.

ప్రసారము 2

మ॥ 12-30* చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-45 విరామ సంగీతం 1-50 తెలుగులో వార్తలు 2-00ప్రాదేశిక సుగమ్ సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం పిల్లల కార్యక్రమము 3-00 విజయవాడవలె 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 నగర వాణి 7-00 తెలుగులోవార్తలు 7-15 కన్నడ వార్తలకు 7-30 ఏకరాత్ 8-00 చిత్రసమ 8-30 శ్యామలాదేవి 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలోవార్తలు 9-45 శ్యామలాదేవి భజన్ 10-00 జంత్రిసమ్మేళనము 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ప్రసారము 1

49.02 మీ 6120 కిలోసై)

ఉ॥ 6-30* హైదరాబాద్ ఎ వలె 8-45 డి. నరోజ, ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎనలె 2-10 శాస్త్రీయసంగీత 02-20హైదరాబాదు ఎ వలె 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 3

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00* హైదరాబాదు ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులోవార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 డి. నరోజ 8-00 హైదరాబాదు ఎ వలె 9-15 రాగలక్షణం; దేవక్రియ 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

జనవాణి

టీచర్లకు లేని దుస్తుల నిబంధన విద్యార్థులకేల?

అయ్యా

విద్యాలయాలలో దుస్తుల నిబంధన గురించి మీ పత్రికద్వారా ప్రజలాందోళనను వ్యక్తీకరిస్తున్నందుకు విద్యార్థి లోకం మీకు కృతజ్ఞత చూపుతుంది.

భారతదేశం స్వాతంత్ర్యం రాకముందే, 1937 39 లో మొట్టమొదటి సారిగా, మద్రాసు రాష్ట్రంలో ఉపాధ్యాయులకు దుస్తుల నిబంధనను రాజాజీ ప్రభుత్వం తొలగించిన విషయం అందరకు తెలిసింది. ఉపాధ్యాయులకు దుస్తుల నిబంధన తొలగిస్తూ, యీ దేశ ఆర్థిక పరిస్థితి దృష్ట్యాకేమీ, వాతావరణం సితి దృష్ట్యానేమీ ఉపాధ్యాయులను దిగ చెమటల్లో ముంచే, కోటు తలపాగా లేదా "సూటు బూటు" దుస్తులు తగదనీ, నిరాడంబరమును, ప్రతిబంచించే సామాన్య సాంప్రదాయక దుస్తులు ధరిస్తేచాలుననీ నాటి ప్రభుత్వం దుస్తుల నిబంధనను సడలించింది. అనాటి నుంచి ఉపాధ్యాయ లోకమంతా రాజాజీ పేరు చెప్పుకొని ఏటేటా దుస్తుల ఆడంబరంకోసం ఇంట్లో తగల మోత అయినా బయటి పల్లకీమోత మోజును వీడి, సుఖంగా మరోపట్టెడు మెతుకులు లోపలికి పోనిచ్చుకుంటున్నారు.

కాని యిటీవల విద్యార్థులలో క్రమశిక్షణ అంటు అందరూ ఒక రకం దుస్తులు చేసుకురావాలనే నియమాన్ని ప్రవేశపెట్టారు. క్రమ శిక్షణ అనేది బాహ్య చిహ్నాలతో వచ్చేది కాదనీ, హృదయాలలోనించి క్రమశిక్షణ కట్టుబాట్లువస్తే తప్ప దుస్తులద్వారా వచ్చే క్రమ శిక్షణ బాహ్యపటాలోపముతో కూడినది మాత్రమే కాగలదు దుస్తులతోనే క్రమ శిక్షణ వచ్చేట్లయితే, దేశ ప్రజలంతా ఒక రకం దుస్తులు ధరించాలని కాంక్షించితే సరిపోతుంది గదా? అరాచకము, అహింసాయిత్యాలు పోలీసులతో పని లేకుండానే నిల్చిపోతుంది గదా? కాబట్టి దుస్తులతో క్రమ శిక్షణ వస్తుందనుకోవటం భ్రమ మాత్రమే కాగలదు.

ఐతే అంతా ఒక రకం దుస్తులు ధరించిన వారంతా ఒకచోట జేరటం చూడటానికి కంటికి ముచ్చటగా వుంటుంది. అందుకు సందేహంలేదు కాని అధికారుల అచ్చటు, ముచ్చట్లు కోసం లక్షలు, కోట్లాదిగా వున్న విద్యార్థులను పై దుస్తుల నిబంధన దుర్దశటం భావ్యంగాదు.

నిరిత దుస్తుల ధారణ కొందరికి అందంగా వుంటే, మరికొందరికి అంద వికారంగా ఉండటంకూడా కద్దు అలాంటివారి గతి యేమి? చదువు మానుకోవాలనా? దుస్తులు వదలుకోవాలనా? సామాన్యంగా విద్యాలయ దుస్తులలో ఇంట్లో తిరగటం జరగదు గదా? అలాంటప్పుడు ప్రతి విద్యార్థి రెండు రకాల దుస్తులను ఉంచుకోవలసి వుంటుంది. రజకుల బెడద వున్నచోట రెండు మూడు వారాలుకూడా బట్టలు రజకుని యింట్లోనే ఉంటుంటాయి ఆకారణన ఉండు పుల సంఖ్యకూడా ఎక్కువగా ఉంచుకోవలసివస్తుంది. ఎటా చూలిలా, రోజూ విద్యాలయాలకు నిర్ణీత దుస్తులతోనే పిల్లలు వెళ్ళాలంటే వాలు గు జతల నిర్ణీత యూనిఫారం ఉంచుకోవలసి వుంటుంది ఇదిగాక మామూలు ఉడుపులు దాపుడు దుస్తులు ఇది పేదలైన తల్లిదండ్రులకు అదనపు భారం కాగలదు

ఒక వంక విద్యను మాధ్యమిక స్థాయి వరకు ఉచితం అంటూ, ఆపిజు యీ ఫీజు అంటూ జీతాలు మామూలుగానే వసూలు చేస్తూనే ఉన్నారు. అదే భారమనుకొనే తల్లిదండ్రులపై యీ అదనపు భారం పడవేయటం చదువును వారి పిల్లలకు అందుబాటులో లేకుండా చేయటమేకాగలదు.

ఐనా యింకా ప్రభుత్వం దుస్తుల నిబంధన విషయంలో పట్టుదలగానే ఉండిట్టయితే, సంవత్సరానికి రు 3000 లు (నెలకు రు. 250) లోపు ఆదాయం వచ్చేవారి పిలలందరికి ఉచితంగా దుస్తులు సరఫరా చేయటమే పోషణను సరళి సమాజ ప్రభుత్వ ధర్మం కాగ

బెల్లంపై కొనుగోలు పన్ను రద్దుకు యోచన

—:(o):—

విధానసభలో ఆర్థికమంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 4

బెల్లంపై కొనుగోలు పన్ను రద్దుచేసే విషయం రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని విధాన సభలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను (రెండవసవరణ) బిల్లుపై చర్చకు సమాధానమిస్తున్న మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

బెలం దరఖాస్తుపోయి నందున దానిపై పన్ను రద్దు చేయాలని కోరుతూ శాసనసభ్యుల వద్దనుంచే కాక బెల్లం వర్తకుల వద్దనుంచి కూడా ప్రభుత్వానికి అనేక విజ్ఞాపనలు వచ్చాయని మంత్రి అన్నారు.

ఒకవస్తువుపై వేసేపన్నుకు దాని ధర తగ్గుదలతో నిమిత్తం లేదనే విషయము గమనించాలని మంత్రి అన్నారు.

బెల్లంపై కొనుగోలు పన్ను ద్వారా ప్రభుత్వానికి యేటా సుమారు 19 లక్షల ఆదాయం వస్తున్నదని ఆయన అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ సాధారణ అమ్మకంపన్ను చట్టాన్ని సవరించటానికి ఉద్దేశించిన బిల్లును విధానసభ నేడు ఆమోదించింది.

ఈ బిల్లును ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం (1957) ప్రకారం కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, వాణిజ్యం పన్ను అధికారులు పరిపాలనా వ్యవస్థ, విచారణ వ్యవస్థ రెండిట కార్యకలాపాలలోనూ పాల్గొంటూ వుండేవారనీ ఫలితంగా విచారణ వ్యవస్థ కార్యకలాపాలు పేరుకుపోయి జాప్యం జరుగుతూ వుండేదనీ అందువలన పర్తకులకు ఇబ్బందులు కల్గుతూ వుండేవనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఫిర్యాదుల విచారణ త్వరితగతిన జరగాలనే ఉద్దేశ్యంతో విచారణకు సంబంధించిన పనినంతా కొత్త వర్గం అధికారులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాణిజ్యం పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ల ఉద్యోగాలు అయిదింటిని ప్రభుత్వం కల్పించింది అని ఆర్థిక మంత్రి అన్నారు.

ప్రభుత్వం పైనిరయాన్ని అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకంపన్ను చట్టం (1957) లో సవరించడం అవసరమైందన్నారు. అప్పుడు ఆంధ్రప్రదేశ్ విధాన సభ సమావేశమయి వుండనందున ఆంధ్ర ప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను అసాధారణ శాసనాన్ని గవర్నర్ జారీ చేశారన్నారు. ఈ సవరణను కనుక విధానసభ ఆమోదిస్తే ఆ అసాధారణ శాసనం స్థానే విధానసభ చేసిన చట్టం అమలులోకి రాగలదన్నారు.

ఇద్దరు డిప్యూటీ కమిషనర్లు వారి సిబ్బందికి అయ్యే ఖర్చును మిన హాయించుకొగా అయిదుగురు అసిస్టెంట్ కమిషనర్లు వారి సిబ్బందికి కలిపి ప్రభుత్వానికి మొత్తం రు. 35,000 ఖర్చవుతుందని ఆర్థిక మంత్రి వెల్లడించారు.

అసాధారణ అమ్మకం పన్ను (రెండవ సవరణ) చట్టం-1961 ను కూడా విధానసభ ఆమోదించింది. ఇబ్బందులను తొలగించే ఉద్దేశ్యంతో చట్టాన్ని తగు రీతిని సవరించాలని నిర్ణయించారు. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసే నిమిత్తం మరికొన్ని సవరణలను కూడా చేశారు.

విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలపైన పన్ను విధించరాదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల కవసరమయ్యే పుస్తకాలపై పన్నును విధించకూడదని శ్రీ పి. ఎల్లమందారెడ్డి (సి.డి ఎల్.ఎఫ్) శ్రీ పి. రాజగోపాల నాయుడు (స్వతంత్రపార్టీ)లు కూడా విజ్ఞప్తి చేశారు.

వారి సవరణలు వీగి పోయాయి. బిల్లును విధానసభ ఆమోదించింది

శ్రీ జి. గోపాలకృష్ణన్ అమెరికా ప్రయాణం

ఏలూరు, ఆగస్టు 4

కాకినాడలోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రాంతీయ విద్యాశాఖ డిప్యూటీ డైరక్టరు శ్రీ జి. గోపాలకృష్ణన్ అమెరికా ప్రభుత్వం ఉపాధ్యాయుల గ్రూంటు పథకం క్రింద అమెరికా సంయుక్త రాష్ట్రంలో 7 నెలల పాటు శిక్షణ పొందేందుకు గత నెల 29 న మెయిల్లో ఏలూరు మీదుగా వెళ్ళేటప్పుడు వారి గౌరవార్థం ఏలూరు జిల్లా విద్యాశాఖ వారు ఏలూరు రైల్వే స్టేషనులో విడ్కోలు యిచ్చారు.

శ్రీ జి. గోపాలకృష్ణన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డివ్యుటేషన్‌పై వెళ్ళుతున్నారు (స్వ॥ విభ॥)

చపాతీల పట్లు అమెరికా రాయబారి మోజు

పూనా, ఆగస్టు 4

అమెరికారాయబారి జాన్ కెన్నెత్ గాల్‌బ్రైత్ నేడు ఇక్కడ సరదబాధితుల శిబిరాన్ని సందర్శించి నప్పుడు వారికి పంచిపెడుతున్న చపాతీలను చూచి తమకు కూడా ఒకటి ఇవ్వమని అడిగి తీసుకొని తిన్నారు.

అవి చాలా రుచిగా ఉన్నాయని అంటూ తమ సతీమణి, కుమారుడు అల్లెన్‌ను, వెంటవచ్చిన ఇతర అధికారులను కూడా తినమన్నారు.

తర్వాత గాల్‌బ్రైత్ విలేకరులతో మాట్లాడుతూ తమ ఇంట్లో రోజు రాత్రి భోజనంలో చపాతీలు తప్పనిసరిగా ఉంటాయని చెప్పారు.

కాంగ్రెస్ విధానాలపై జనసంఘ అధ్యక్షుని విమర్శ

నత్తెనవల్లి, ఆగస్టు 4

ఆంధ్రప్రదేశ్ జనసంఘ అధ్యక్షుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ నత్తెనవల్లి నియోజకవర్గంలోని ముప్పాళ్ళ గ్రామానికి గత ఆదివారం విచ్చేసిన సందర్భంలో గ్రామప్రజలంతా స్వాగతమిచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు శ్రీ యక్కంటి సుందరరావురెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ యజ్ఞనారాయణ ప్రసంగిస్తూ కాంగ్రెస్ హయాంలో ప్రజలస్థితిగతులు అధ్వాన్నమై పోయినవనీ, కాంగ్రెస్ నినాదమైన సహకార వ్యవసాయ విధానంవల్ల రైతులంతా కూలీలుగా మారిపోగలరనీ కాంగ్రెస్ విదేశాంగ విధానంవల్ల చైనాకు 4 800 చ. మైళ్ళు కాశ్మీరులో 3 వంతు పాకిస్తానుకు సంక్రమించాయనీ విమర్శించారు.

కమ్యూనిస్టులు చైనాకు పంచమాంగ దళంగా పనిచేస్తున్నారని విమర్శించారు.

తరువాత యీ క్రింది వారితో ముప్పాళ్లలో నూతన కార్యవర్గం ఏర్పాటయింది:

అధ్యక్షులు: శ్రీ యక్కంటి సుందరరామిరెడ్డి కార్యదర్శి: శ్రీ కొండపిటి జ్ఞానయ్య మరో అయిదుగురిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.

తాలూకా జనసంఘకార్యదర్శి శ్రీ భీమవరపు నలక్షణరావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి

ఆసియా చారిత్రక మహాసభలు

న్యూఢిల్లీ ఆగస్టు 4

న్యూఢిల్లీలో డిసెంబరు 9 నుంచి 13 వరకూ ఆసియా చారిత్రక సంఘ సమావేశాన్ని జరపే ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి.

ఆసియా ఆశియాలు, రాజకీయ సంస్థల అభివృద్ధి చారిత్రక విషయాలు ఈ సమావేశంలో చర్చిస్తారు.

1951 ఒడంబడిక ఉల్లంఘన

—:(o):—

మహారాష్ట్ర దురాశకు స్వస్తి చెప్పించాలని కేంద్రానికి అఖిలపక్ష కార్యాచరణ సమితివిజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 4

కొయినా ప్రాజెక్టుకై కృష్ణానదీజలా వినియోగ విషయకంగా 1951 కృష్ణా గోదావరి నదీజలాల ఒప్పందాన్ని "ఘోరంగా ఉల్లంఘించిన" సంగతిని భారతప్రభుత్వం, కేంద్రపణాళికా సంఘం దృష్టిలోకి తేవాలని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కృష్ణా, గోదావరీ నదీజలాల అఖిలపక్ష కార్యాచరణ సమితి తీవ్రకృషి సాగించింది.

నేడు నగరంలో సమావేశమైన అఖిలపక్ష కార్యాచరణ సమితి ఒక తీర్మానం చేస్తూ కృష్ణా నదీ జలంలో 67.5 శాతం మాత్రమే కొయినా ప్రాజెక్టుకై వినియోగించుకోవలసిన మహారాష్ట్ర 1951 ఒప్పందాన్ని ఖాతరుచేయకుండా, ఆంధ్రప్రదేశ్ అనుమతి పొందకుండానే తమ భాగాన్ని పెంచుకోవాలని యత్నించటాన్ని తీవ్రంగా నిరసించింది. మహారాష్ట్ర ప్రభుత్వం తమ రిజర్వాయర్‌ను పెద్దదిగా చేయటాన్ని గూడా ఈ తీర్మానం నిరసించింది.

అంతర్రాష్ట్రీయ తగాయిదాలను స్పష్టించే ఈ చర్యను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సత్వరం యత్నించాలని ఈ తీర్మానం ద్వారా సమితి హెచ్చరించింది.

ఆగస్టు 15 న సెలవు

హైదరాబాదు, ఆగస్టు 4

పారిశ్రామిక సంస్థలలో పనిచేసే కార్మికులకు ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవాలలో జీతం నష్టం లేకుండా పాల్గొనడానికి అవకాశం ఇస్తున్నారు.

ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం వివిధ పారిశ్రామిక సంస్థలకు ఇంచార్జులుగా వున్న అధికార్లకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 వ తేదిన జీతంతో సహా సెలవు ప్రకటించ వలసిందిగా ఉత్తర్వులు పంపించింది. ఇతర పారిశ్రామిక సంస్థల యజమానులు కూడా ఆరోజున తమ సిబ్బందికి సెలవు ప్రకటించి వేతనంతో సహా సెలవు ప్రకటించ వలసిందిగా ఉత్తర్వులు పంపించింది. ఇతర పారిశ్రామిక సంస్థల యజమానులు కూడా ఆరోజున తమ సిబ్బందికి సెలవు ప్రకటించి వేతనంతో సహా సెలవు ప్రకటించ గలరని ఆశించడమైనది.

స్వాతంత్ర్య దినోత్సవానికి గల అత్యంత ప్రాముఖ్యత దృష్ట్యా చాలా మంది పారిశ్రామిక సంస్థల యజమానులు ఇదివరకే ఆగస్టు 15 వ తేదిన జీతంతో సహా సెలవు ప్రకటించి వుండారని ప్రభుత్వం భావిస్తున్నది. అలా చేయనివారు ఇప్పుడైనా ఆరోజున జీతం నష్టంలేని అదనపు సెలవు రోజుగా ప్రకటించ గలరని ఆశించడ మవుతున్నది.

యం. బి. బి. యస్. పరీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 4

యం. బి. బి. యస్, ప్రథమ, ద్వితీయ, చివరిపరీక్షలు, తదితర పోస్ట్ గ్రాడ్యుయేట్, డిప్లమో పరీక్షలు వచ్చే అక్టోబరు నెల మొదటి వారంలో జరుగుతాయని, తేదీలు తర్వాత ప్రకటించటం జరుగుతుందని, ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షలనిర్వహణాధికారి నేడుతెలియజేస్తున్నారు.

పై పరీక్షలకు కూర్చొనదలచిన వారి అప్లికేషన్లు, పరీక్షరుసుమూ, తదితర అవసరమయ్యే సర్టిఫికేట్లూ (మైగ్రేషన్, ప్రొ-ప్రొవిషనల్ లేక యింటర్‌మీడియట్, ట్రాన్స్‌ఫర్ వగైరా), విశ్వవిద్యాలయ పరీక్షల నిర్వహణశాఖకు ఈనెల 14 సోమవారములోగా అందజేయవలసి యుంటుంది. తర్వాత ఒక వారం రోజులలోగా రోజుకు రు. 1 రూపాయ అదనపు రుసుముతోపాటు పరీక్ష రుసుము చెల్లించవచ్చు. విశ్వవిద్యాలయ ముద్రణాలయంలో అప్లికేషన్ ఒకటి 25 నయాపైసలు చెల్లించి వాటిని పొందవచ్చు. అఖరి గడువు తర్వాతవచ్చే అప్లికేషన్లు అంగీకరించబడవు. పై విధంగా విశ్వవిద్యాలయాధికారి నేడు ప్రకటించారు.

అయిజలో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం

అయిజ, ఆగస్టు 4

స్థానిక బి లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఇటీవల విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం జరిగింది. విద్యాకమిటీ అధ్యక్షులు శ్రీ కడ్లెశివన్న అధ్యక్షతన ఈ ప్రారంభోత్సవాన్ని జరిపారు.

విద్యాకమిటీ సభ్యులంతా చందాలు వేసుకొని వైరింగు చేయించారు. గద్వాల విద్యుత్‌శాఖ జూనియర్ ఇంజనీరు స్విచ్ ఆన్ చేశారు

లావోస్ సమస్య:

రెండు వారాలలో పరిష్కారం సాధ్యం

—:(o):—

ప్రిన్స్ సౌవన్నఫూమా ఆశాభావం

నోంపెన్, ఆగస్టు 4

"అంతా అనుకొన్నప్రకారం జరిగితే" లావోస్‌సమస్య ఒకటి రెండు వారాలలో పరిష్కారం కాగలదని తటస్థవాద నాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫూమా నేడు అన్నారు.

ఈరోజు మధ్యాహ్నం ఇక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతున్న ప్రిన్స్ ఫూమా మితవాదపక్ష నాయకుడు ప్రిన్స్ బౌన్ ఉమ్‌తో తమ చర్చలుఫలించగలవని ఆశాభావాన్ని ప్రకటించారు. నిన్నరాత్రి ప్రిన్స్ ఫూమా బౌన్ ఉమ్‌తో తమచర్చలు ఫలించకపోవచ్చునని అన్నారు. వీరు అయన వెలిబుచ్చిన అభిప్రాయం అందుకు పూర్తిగా భిన్నంగాఉన్నది

సోమవారంనాడో లేదా మంగళవారంనాడో తాము ఎక్రింగ్ భావాంగోకు వెళ్ళి కమ్యూనిస్టు అనుకూల పథేట్‌లావో ప్రతినిధులలో చర్చ జరపగలమని అన్నారు.

లావోస్‌పై ఒప్పందం

జెనీవా, ఆగస్టు 4

తటస్థ లావోస్‌లో విదేశీ సైన్యాలు విదేశీ సైనిక స్థావరాలు లేకుండా నిషేధించాలనే అంశంలో స్థూలంగా ఒప్పందం కుదిరింది.

ఈ సమావేశం నిన్న 3 గంటల పేపు కుదిరింది. లావోస్‌లోని అయుధాలను దిగుమతి చేయకూడదనీ, యుద్ధసామగ్రిని లావోస్ ప్రభుత్వం పునర్నిర్మాణం చేసే జాతీయ సైన్యం పరకే పరిమితం చేయాలని కొన్ని షరతులకు లోబడిఅంగీకరించారు.

అయితే యీ హామీలేవీ 1954 జెనీవా ఒప్పందం ప్రకారం ప్రత్యేక స్థానం పొందిన ఫ్రాన్సుకు మాత్రం వర్తించవు.

పాకీ పనివారి స్థితిగతులు

మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4

మలాన్ని తట్టలలో నెత్తిమీద పెటుకుని తీసుకువెళ్లే పద్ధతికి స్వస్తి చెప్పాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు మరొకసారి విజ్ఞప్తి చేసింది మునిసిపాలిటీలు, యితరత్రాను నియమించబడే పాకీ పనివారికి చక్రాల బళ్లులాగుడు యివ్వాలనీ, సౌమ్యంగా యిది జరగకపోతే తప్పని పరిచేసే నిబంధనలు, రూపొందించాలని కేంద్ర దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ రాష్ట్రాలకు వ్రాసిన లేఖలో తెలియచేసింది.

పాకీ వారి స్థితిగతులను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం యిచ్చే సహాయాన్ని పడలించినది. ఒక లక్ష లోపు జనాభాగల మునిసిపాలిటీలకు యిందు నిమిత్తం గ్రాంటులలో నూటికి 75 వంతులూ, అంతకుతక్కువ జనాభాగల వాటికి నూటికి 50 వంతులు యిస్తారు. పాకీ వారి స్థితిగతులను విచారించడానికి నెలకొల్పబడిన మల్కానీ సంఘం పైనిధంగా సిఫార్సు చేసింది.

కొమరయ్యగౌడ్ నిరశనదీక్ష

తాలూకా గీత పారిశ్రామిక సంఘ కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 4

హైదరాబాద్ తూర్పు తాలూకా గీత కార్మికుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. యల్. సాంబశివ గౌడ్ ఒక ప్రకటనలో శ్రీ పి. వి. కొమరయ్యగౌడ్ నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి 10 రోజులు గడిచినప్పటికి మంత్రులెవ్వరూ గీతాపారిశ్రామికుల సమస్యపట్ల శ్రద్ధచూపనందుకు విచారాన్ని ప్రకటించారు. ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు అడిసమాట తప్పుతున్నారని ఆరోపిస్తూ ఒక వేళ శ్రీ కొమరయ్యగౌడ్ ఏదైనా అపాయానికి గురి అయినపక్షంలో వేలాదిమంది గీత కార్మికులు తమ హక్కులను సాధించుకొనటానికి పోరాటం కొనసాగించగలరని హెచ్చరించారు.

నగరానికి ఆచార్య రంగా తిరిగి రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాదు, ఆగస్టు 4

అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య యన్. జి. రంగా నత్తి సమేతంగానే ఇక్కడికి వచ్చారు. రేపు ఉదయం 9 గంటలకు రాష్ట్రపతి రోడ్డులోని స్వతంత్రపార్టీ కార్యాలయంలో సికింద్రాబాదు విభాగ కార్యకర్తల సభలో ప్రసంగిస్తారు. సాయంత్రానికల్లా ఢిల్లీకి విమానంలో వయవిస్తారు.

జర్మనీతో శాంతి సంధిపై చర్చలు

పశ్చిమరాజ్యాలకు తిరిగి రష్యా ప్రతిపాదన

మాస్కో, ఆగస్టు 4

పశ్చిమ రాజ్యాలకు అందజేసిన లేఖలో జర్మనీతో పరస్పరాంగీకార యోగ్యమైన శాంతిసంధి కుదుర్చుకోవాలని రష్యా తిరిగి కోరినట్లు సోవియట్ వార్తాసంస్థటాస్ నేడు తెలిపినది.

సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రిగోమికో ఆ లేఖలను నిన్న మాస్కోలో బ్రిటిష్ ఫ్రెంచి, అమెరికన్ రాయబారులకు అందజేశారు.

బెర్లిన్ సమస్యపై జులై 17 వ తేదీనాడు పశ్చిమ రాజ్యాలు పంపిన లేఖలకు ఇది రష్యా సమాధానం.

జర్మనీతో శాంతిసంధి కుదుర్చుకొనే విషయమై చర్చలకు సోవియట్ ప్రభుత్వం సిద్ధమేనని అమెరికాకు వ్రాసిన లేఖలో మరోసారి పునరుద్ఘాటించడం జరిగినది.

జులై 17 తేదీనాటి అమెరికా ప్రభుత్వలేఖను చూచినట్లయితే ఈ సమస్యకు శాంతియుతపరిష్కారాన్ని నిరవధికంగా వాయిదా వేయటమే ఆ ప్రభుత్వ లక్ష్యమని తెలుస్తున్నదని రష్యాలేఖ ప్రకటించినది.

మూడవకూటమి స్థాపన లక్ష్యంకాదు

యుగోస్లావియా అధ్యక్షుని వివరణ

బెల్‌గ్రేడ్, ఆగస్టు 4

వచ్చే మాసంలో ఇక్కడ జరిగే తటస్థ రాజ్యాల సమావేశం మరొక కూటమిని తయారు చేసే ఉద్దేశ్యంతో ఏర్పడలేదని టిటో అధ్యక్షుడు ఎస్ఫుమా గౌరవార్థం జరిగిన విందులో యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో పేర్కొన్నారు.

యుగోస్లేవియా సందర్శనార్థం ఎస్ఫుమా నిన్న ఇక్కడికి విమానంలో వచ్చారు. వీరు ఇక్కడ 5 రోజుల పాటు ఉంటారు.

పంజాబ్‌లో వరదల వల్ల పంటల నష్టం

అమృతసర్, ఆగస్టు 4

రావి, దాని ఉపనదులలో వచ్చిన వరదల కారణంగా అమృతసర్ జిల్లాలోని 265 గ్రామాలలో ఖరీఫ్ పంటకు అధిక నష్టం వాటిల్లిందని తెలుస్తున్నది.

తారన్, అమృతసర్, అంజాల్ తాలూకాలలో ఒక్కొక్కదానిలోనూ 80 గ్రామాలకూ, పట్టి తాలూకాలో 17 గ్రామాలకు నష్టం సంభవించిందని తెలుస్తున్నది.

ఈ వరదలవల్ల ముఖ్యంగా పచ్చి మిరప, ప్రత్తి, మొక్కజొన్న పంటలకు తీరని నష్టం సంభవించింది.

ప్రాంతీయ సైన్య సభ్యులకు శిక్షణ

వచ్చేనెల అసఫ్‌నగర్‌లో శిబిరం నిర్వహణ

హైదరాబాదు ఆగస్టు 4

హైదరాబాదు (ఆంధ్రప్రదేశ్) లో అసఫ్‌నగర్‌లోని 117 వ పదాతి దళశాఖ (ప్రాంతీయ సైన్యం) దళవాయి ఒక పత్రికా ప్రకటనలో యిలా తెలియజేస్తున్నారు:

"ప్రాంతీయ సైనిక శాఖలో జేరిన కొందరి చిరునామాలు మారిన కారణంగా, వారికి పిలుపు నోటీసులు అందలేదని, అందువల్ల అవి తిరిగి వచ్చాయని తెలుస్తోంది.

హైదరాబాదులో అసఫ్‌నగర్‌లో వారికి శిక్షణ 1961 సెప్టెంబరు 1 వ తేదీన ప్రారంభ మవుతుంది. అందువల్ల, యీ శాఖలో జేరిన హైదరాబాదు, సికిందరాబాదు వాస్తవ్యులు యీ శాఖ దళవాయిని 1961 ఆగస్టు 15 వ తేదీలోగా కలుసుకోవాలని కోరడమవుతున్నది. ఆంధ్ర ప్రదేశ్‌లో యితర చోట్ల, ఇతర దక్షిణ భారత రాష్ట్రాలలోనూ నివసించే వారుకూడా అదే తేదీలోగా యీ శాఖ దళవాయితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలి.

కమ్యూనిస్టుపార్టీనుంచి హస్నాబాద్ పంచాయతీ అధ్యక్షుని బర్తరఫ్

హైదరాబాద్ ఆగస్టు 4

హస్నాబాద్ గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వెంకటరావును కమ్యూనిస్టుపార్టీనుంచి బర్తరఫ్ చేశారు.

ఈ విషయాన్ని తెల్పుతూ జహీరాబాద్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రామారావు శ్రీ వెంకటరావు పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా పనిచేశారని అన్నారు. పంచాయితీ అధ్యక్షపదవికి రాజీనామా ఇవ్వాలనికూడా ఆయనను కోరారట.

కేంద్ర ప్రభుత్వ శాఖల్లో నాల్గవ తరగతి ఉద్యోగులు

—:(o):—

ఇతర సిబ్బందితో సమానంగా పింఛను, గ్రాట్యుటీ ఇవ్వాలని ఉత్తర్వులు

న్యూఢిల్లీ, ఆగస్టు 4:

కేంద్ర ప్రభుత్వశాఖలలోని తదితర వర్గాల ఉద్యోగులతో సమానంగా నాలుగవ తరగతి ఉద్యోగులకు కూడా పింఛను, గ్రాట్యుటీ ఇవ్వమని ఉత్తర్వులు జారీచేశారు.

పింఛను పుచ్చుకోవడానికి నాలుగవ తరగతి ఉద్యోగులకు 20 ఏళ్ళు సర్వీసుండాలన్న నిబంధనను సవరించి 10 ఏళ్ళకు తగ్గించారు అంటే ఈ విషయంలోకూడా నాలుగవ తరగతి ఉద్యోగులకు తదితరతరగతుల ఉద్యోగులతో సమానంగా చూస్తారు.

అందరు ప్రభుత్వోద్యోగులకు సమంగా ఉండేటట్లుగా వైద్యసౌకర్యాలకు సంబంధించిన నిబంధనలను సవరించారు. నాల్గవతరగతి ప్రభుత్వోద్యోగుల కుటుంబాలకుకూడా ఇకపైన వైద్యులను వారి సొంతచికిత్సాలయంలోనే కలుసుకొని తగు వైద్యసౌకర్యం పొందవచ్చును. వైద్యబిరుదు వైద్య నివుణులతో సంప్రదించవచ్చును. 4 వ తరగతి ఉద్యోగులు ప్రభుత్వ అనుపత్రులలో ప్రతి మూడేండ్లకొకపారి కంటిపరీక్ష చేయించుకొనవచ్చును.

ఈసౌకర్యాలవల్ల దాదాపు 6 లక్షల మంది 4 వ తరగతి ఉద్యోగులకు లాభం కలుగుతుంది

దసరా, దీపావళి, ఈదలవంటి పండుగల సందర్భంలో నెలకు 800 రూపాయలజీతంమించని రెండవ తరగతి మూడవతరగతి, నాల్గవతరగతి ఉద్యోగులకు 75 రూపాయల అడ్వాన్సు మంజూరుచేస్తారు. ఈ మొతం తిరిగి నాలుగు నెలసరివాయిదాలలో రాబట్టుకుంటారు.

ప్రభుత్వోద్యోగి కొలువులో వుండి మరణించిన సందర్భంలో అయన కుటుంబం తమ శాశ్వత నివాసస్థలానికి వెళ్లడానికి అయ్యేఖర్చులుకుండు తరించి తర్వాత ప్రభుత్వంనుంచి పొందవచ్చును. వారి సామాను చేరవేయడానికయ్యే ఖర్చు ప్రభుత్వం కొన్ని పరిమితులకులోబడిభరిస్తుంది

ఇంతకుముందు ప్రభుత్వోద్యోగి 25 ఏళ్లు క్వాలిఫైయింగు సర్వీసు కలిగివుండి ఉద్యోగం చేస్తూ మరణిస్తే అయన కుటుంబానికి నెలకు 80 రూపాయలు తగకుండానూ 150 రూపాయలకు మించకుండాను కుటుంబ పెన్షను యిస్తారు ఇప్పుడు ఆ సర్వీసు పరిమితి 25 నుంచి 20 ఏళ్లకు తగ్గించబడింది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో పది సంవత్సరాలకు తక్కువ కాకుండా అర్హతకల సర్వీసు వుంటే మరణించే సందర్భంలో కుటుంబ పెన్షను సౌకర్యం విషయం పరిశీలించబడుతుంది

అపరలు ప్రావిడెంటు నిధికి యింతకుముందు చందా చెల్లించని ఉద్యోగులు రూపాయికి 6 నయా పైసలు నిధిగా చెల్లించాలని చేతన నిర్ణాయక సంఘం చేసిన సిఫార్సును ప్రభుత్వం ఆమోదించింది.

విదిషాలో పోలీసు కాల్పులు

రెండు మత వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితి

భోపాల్, ఆగస్టు 4

రెండు మతాలకు చెందిన మూకలను చెదరగొట్టడానికి విదిషా పట్టణంలో పోలీసులు నేటి సాయంకాలం రెండు రౌండ్లు కాల్చారని తొలివార్తలను బట్టి తెలుస్తున్నది.

ఈ పోలీసు కాల్పులలో ప్రాణహాని ఏమీజరగలేదని తెలుస్తున్నది.

భద్రతా దృష్ట్యా రేపు తెల్లవారే వరకు కర్ఫ్యూ విధిస్తూ జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేశారు.

విదిషానగరానికి అదనపు పోలీసు దళాలను పంపారు. పరిస్థితి ఇప్పుడు అదుపులో ఉన్నదట.

మలయాలో తెలుగు స్కూళ్లన్నివిరాళంస్వాస్తి

కౌలాలంపూర్, ఆగస్టు 4

తమిళం తప్ప తెలుగు, పంజాబీ, మళయాళ భాషలను బోధిస్తున్న అన్ని భారతీయ పాఠశాలలకూ గ్రాంట్లను దశలవారీగా విలువు చేస్తున్నట్టు మలయా సమాఖ్య ప్రభుత్వం నేడు ప్రకటించింది.

మలయన్ పాఠశాలలనూ, ప్రభుత్వం గుర్తించిన ఆంగ్లం, చయీనా, తమిళ భాషలను మాత్రం బోధించే పాఠశాలలను మాత్రమే పోషించాలనే ప్రభుత్వ విధానం ఇందుకు కారణమట.

వైద్య సిబ్బంది నిరసన వారం

1 వ పేజీతరువాయి

గా వైద్య పరీక్షలు చేయాలని ఆరోగ్య వైద్యశాఖల డైరక్టర్లను కోరినప్పటికీ ఏలా ఉత్తర్వును నేటి వరకూ ఖాతరు చేయటం జరిగలేదని గూడా వీరు వెల్లడించారు

చేతనాల పునః పరిశీలన, నిర్ణయాల పట్ల శాఖాసంఘాలు అసహనర జాప్యం జరుగుతూ వున్నదని గూడా వీరు ప్రకటించారు.

రేపట్నించీ ప్రారంభమయ్యే నిరసన వారం చిహ్నంగా సిబ్బంది సంఘ "బాడ్జి"లను ధరిస్తారని గూడా వీరు తెల్పారు

తమ సంఘం ప్రత్యక్షచర్య సాగించాలని నిశ్చయించినట్లు శ్రీ వెంకటస్వామి స్పష్టీకరించారు. వైద్యాలయాల్లోని రోగులకు అసౌకర్యం కల్గించటం న్యాయం కాదని భావిస్తున్న తమ సంఘం ప్రభుత్వం ఈ విషయంలో సమ్మె నెదుర్కునే దుస్థితి కల్గించదనే ఆశాభావాన్ని ప్రకటించారు. ప్రభుత్వం సానుభూతితో వారినిటుల వల్ల శ్రద్ధ నాటంచటం సముచితం అని గూడా వీరన్నారు.

నిరసన వారం ప్రారంభమయ్యే విషయం ప్రభుత్వానికి తగినంత ముందుగా తెల్పినట్లు శ్రీ వెంకటస్వామి వ్యక్తీకరించారు.

రాజస్థాన్‌కు వ్యవసాయ మండలి

జైపూర్ ఆగస్టు 4

రాష్ట్రంలో సహకార వ్యవసాయానికి పోత్సాహ మివ్వటానికిగాను రాజస్థాన్ ప్రభుత్వం ఒక వ్యవసాయ మండలని ఏర్పాటు చేయాలని సంకల్పించినది.

ఆలవాటుగా నేరాలు చేసే వారి పరివర్తన

—:(o):—

బిల్లుకు రాష్ట్ర విధానసభ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 4

ఆలవాటుగా నేరాలు చేసేవారికి సుశిక్షణనిచ్చి వారిలో పరివర్తన సాధించేందుకు ఉద్దేశించిన 1960 బిల్లును నేడు రాష్ట్రశాసనసభ ఆమోదించింది.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న ఈ బిల్లును శాసనసభలో ప్రతిపాదించారు.

18 సంవత్సరాలకు పైబడి 5 సంవత్సరాల పాటు నేరాలను అలవాటుగా చేస్తూ, ఒక్కటి గాని, కొన్నిగాని నేరాల కారణంగా 3 తడవలకు తక్కువ గాకుండా శిక్ష అనుభవించిన వాళ్ళు "అలవాటుగా నేరాలు చేసేవాళ్ళు" అనే నిర్వచనం క్రిందికి వస్తారు ఆమోదింపబడిన తర్వాత ఈబిల్లు సూచించే విధానాలను ప్రశ్నించే అధికారం యేన్యాయస్థానానికీ లేదు.

శాసన సభ ఈ బిల్లును నేడు ఆమోదించి పరిశీలనకై శాసన పరిషత్‌కు పంపింది

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో సంప్రదించిన అనంతరం ఈ విషయకంగా ఒక చట్టాన్ని చేసి, అన్నిరాష్ట్ర ప్రభుత్వాలు ఏకరీతిగా శాసనాలు చేయాల్సిన అవసరతను మాచించిన ఫలితంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఈ బిలు ప్రతిపాదించవలసి వచ్చింది.

కాకినాడకు ఉపరాష్ట్రపతి రాక

కాకినాడ, ఆగస్టు 4

రాష్ట్రపతి డాక్టర్ యస్ రాధాకృష్ణన్ నేటి ఉదయం 9 గంటలకు విజయవాడనుండి రైలులో సామర్లకోట చేరారు అక్కడనుండి కారులో కాకినాడ చేరుకున్నారు.

ముస్లింలపై పగసాధింపు

ఒక యూరపియన్ మరణించిన

వ్యాపార సరళి

[కొత్తూరు సీతయ్యగుప్త]
ఫోన్ : (4255)
శుక్రవారం 4-8-1961
100 కిలో గ్రాముల తూకంలో

పన్నబియ్యం	67-00	78-00
ముతక బి॥	57-00	58-00
అక్కుళ్ళు	57-50	61-50
19 వెంబరు బి॥	58-00	62-00
కొత్త బి.	—	—
24 నెం. బి॥	65-00	67-00
యస్.ఇ.ఇ బి॥	63-00	65-00
కుసుమ బి॥	60-00	61-00
డి బి.	62-00	63-00
ఇ. 12 బి॥	61-00	62-00
తెల్ల జొన్నలు	38-00	41-00
పట్టి జొన్నలు	34-50	37-50
పచ్చ జొ॥	33-00	34-50
కుసుమ	117-00	121-00
కందులు	42-00	45-00
ఫర్క కందులు	37-00	38-50
పెసలు	50-00	55-00
మినుములు	55-00	59 50
పెసగలు	44-00	48 50
ఉలవలు	34-50	35-50
తిల్లం	22-00	38-00
తుర్పి	85 00	125-00
అంతవండు	55 00	90 00
ఆలిగడ్డ	22-00	29 62
గోధుమ	53-00	62-00
పుక్క గోధుమ	60 00	63-00
తుమలు	50-00	54-00
నువ్వులు	135-00	165-00
ఆలావిసలకు	82-00	89-50
,, పెదది	118 00	121 00
ఆముదాలు	64-00	67-50
తిత్తిగింజలు	33-00	36 50
పూవు 10 కి.గ్రా	22-00	—
పేద కందివప్ప	50-00	61-00
తువ్వకందివప్ప	54-00	55-00
మినప పప్ప	74-00	76-00
పెసర పప్ప	72-00	74 00
పెసగ పప్ప	48-00	54-00
శనగపప్ప	52-00	58-00
ఇంకపప్ప	41-00	48-00
తవియాలు	76 00	80-00
ఆలావిసాయ	—	—

చెట్టుడ భూమయ్య నారాయణ

వెండి బంగారం నగలవర్తకులు
పిచంబర్ బజార్
(ఫోన్ : 5260)

తేజాపు బంగారం	140-59
కిలోన్ మాట్కు బిళ్ళ	140 75
వెండి వంద తులాలకు	232-00
,, తు 1 కి	2-36
నవరసు	98 50

బొంబాయి మార్కెటు

బొంబాయి ఆగస్టు 4

అలియన్	
వెండి రెడీ	201-75
వాయిదా	202-85
బంగారం రెడీ	120 65
వాయిదా	120-75
కవరన్	94.00
ప్రతి రెడీ (క్వింటల్ ధర)	
బెంగాల్ దేశీరు	229-00 263-00
థోలేరా	213 00 219 00
జరిలా	229 00 256 90
విజయాబోట్	259-00 298-00
విదేశీ	
కార్నాక్	1625 00 2050 00
మాడాస్	1350 00 1900-00
మానెగింజలు (వాయిదా)	
ఆముదాలు (పె)	168 00
(మా)	169 37
అవిశె (పె)	39 06
ప్రతి గింజలు (పె)	95 50
మానె గింజలు (రెడీ)	
వేరుపెనగ పెదవి	49 50
,, (విజాం)	51-50
కోరమాండల్	52.25
అవిశె (పెదవి)	38 37
(చిన్నవి)	36-75
ఆముదాలు (మద్రాసు)	33 75
(పెదవి)	32 75
వేరుశనగ మానె,, (రెడీ)	21 60
అవిపెమానె (రెడీ)	17.65
ఆముదం మొదటి పటు	15 30
రెండవ రకం	15-10
కొబ్బరి మానె	24-62
కర్పూరం (రెడీ)	21 50
లవంగాలు (,,)	375.00
మిరియాలు (,,)	228 00
పాదరసం (,,)	2650.00
రాగి (తుక్కు)	220.50
సీసం	75.00
తుత్తునాగం	160.00
తగరం	170-00
150 డి ఇటలీ	18-73
120 డి ,,	18.73
150 డి జపాను	19-84
120 డి జపాన్	20-66

మైసూరులో దిగువ శ్రేణి గుమాస్తాల నియామకం

:(o):

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరిధినుంచి తొలగింపు

బెంగుళూరు, ఆగస్టు 4

ప్రభుత్వోద్యోగాలలో దిగువ శ్రేణి గుమాస్తాల నియామకాన్ని పబ్లిక్ సర్వీసు కమీషన్ పరిధి నుంచీ తొలగిస్తూ మైసూర్ ప్రభుత్వం ఉత్తరువు నిచ్చింది. వివిధ స్థాయిలలో నిర్మించబడే సంఘాలకు యీ బాధ్యతను అప్పగించారు.

ప్రథమ ద్వితీయ శ్రేణి ఉద్యోగులకు మాత్రమే పబ్లిక్ సర్వీసు కమిషన్ పరిధిలో ఉంటుంది.

ఉద్యోగుల నియామకంలో ప్రభుత్వ విధానానికి సంబంధించిన యీ నిర్ణయం మొన్న జరిగింది. మైసూరును 4 డివిజన్‌లుగా చేసి, అయా డివిజనలో 3 వ తరగతి సిబ్బందిని అయా డివిజన రిక్రూట్‌మెంటు కమిటి నిర్వహిస్తుంది వివిధ స్థాయిలలో జరిగే రిక్రూట్‌మెంటులు సచివాలయ రిక్రూట్‌మెంటు కమిటి నిర్వహిస్తుంది.

వెనుకబడిన తరగతులకు, షెడ్యూలు కులాల వారికి షెడ్యూల్డు జాతుల వారికి ప్రభుత్వం కేటాయించిన స్థానాలను యీ క్రొత్త సంఘాలు కాపాడతాయి.

ప్రస్తుతం 4 వ తరగతి సిబ్బంది రిక్రూట్‌మెంటును అయా శాఖల అధిపతులు నిర్వహిస్తున్నారు.

పంజాబీ సుబా వార్తల నిషేధం

చండీఘర్, ఆగస్టు 4

పంజాబీ సుబాకు సంబంధించిన ఎలాంటి వార్తలను పంజాబులోని పత్రికలు ప్రచురించకూడదని నిషేధిస్తూ పంజాబ్ ప్రభుత్వం ఉత్తరువులిచ్చింది

ఈ ఉత్తరువులు రెండు నెలలు అమలులో ఉంటాయి శాంతి భంగం వాటిల్ల గలదనే కారణాల వల ప్రభుత్వం యీ ఉత్తరువులిచ్చింది

వ్రేలి ముద్ర అధ్యక్షులు

అంబాలా, ఆగస్టు 4

అంబాలా జిల్లాలోని 18 శిబిరాలలోను శిక్షణ పొందుతున్న పంచాలు, సర్పంచులు నిరక్షరాస్యులు వారి వ్రేలి ముద్ర మాత్రమే వేయగలరు.

ఈ శిబిరంలో శిక్షణపొందే కాలంలో హిందీలో కాని, పంజాబీలో కాని సంతకం చేయటం నేర్చుకోమని డివ్యూటి కమిషనరు శ్రీప్రీత్‌మొహిందర్ సింగ్ వారికి చెప్పారు.

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ సభ్యత్వం

కార్మిక పక్షం సవరణ ఓటమి

లండన్, ఆగస్టు 4

యూరపియన్ ఉమ్మడి మార్కెట్‌లో సభ్యత్వం కోసం బ్రిటిష్ ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని ప్రతి పక్షమైన కార్మిక పక్షం విమర్శిస్తూ చేసిన ప్రతిపాదన కామన్సు సభలో వీగిపోయింది. ప్రభుత్వానికి అనుకూలంగా 318 మంది ప్రతికూలంగా 209 మంది ఓటువేశారు

20 మంది కన్సర్వేటివ్ సభ్యులు మాటింగు సమయంలో సవరణకు వ్యతిరేకంగా ఓటు చేయలేదు.

318 మంది సభ్యులు బ్రిటన్ ఉమ్మడి మార్కెట్ సభ్యత్వాన్ని కోరాలని ఓటువేశారు 5 మందిదీనికి వ్యతిరేకంగా ఓటువేశారు.

కొత్తగా నియమితులయ్యే ఉపాధ్యాయులకు పింఛను

హైదరాబాదు, ఆగస్టు 4

తృతీయ ప్రణాళిక కాలంలో కొత్తగా నియమితులయ్యే ఉపాధ్యాయులకు పింఛను సౌకర్యం కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని విధానసభలో నేడు ప్రణాళికామంత్రి తెల్పారు.

1961 ఏప్రిల్ 1 తేది తర్వాత నియమింపబడే ఉపాధ్యాయులకు పింఛను సౌకర్యం లభిస్తుందని వారు తెల్పారు.

ప్రభుత్వేతర విద్యాలయాలలోపని చేసే ఉపాధ్యాయులకు గూడా పింఛను సౌకర్యం కలించేందుకుపిలు 1960-61లో రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని అర్థించ లేదు గూడా వారు తెల్పారు.

శబ్దార్థ కల్పతరువు ఆవిష్కరణ: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

బందరు, ఆగస్టు 4

సుమారు ఒక శతాబ్దం క్రిందట. మామిడి వెంకటరాయులుగారు తయారుచేసిన సంస్కృత-ఆంధ్రపదకోశం, శబ్దార్థ కల్పతరువు గ్రంథాన్ని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ నిన్న యిక్కడ ఆవిష్కరించారు.

ఈ గ్రంథాన్ని శ్రీ శుద్ధ చైతన్య స్వామి సంకలించి సంస్కరించారు. దీన్ని శ్రీ వాసవీ చైతన్య సమితివారు రు 36,000లుఖర్చుతోప్రచురించారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం హాలులో జరిగిన యీ గ్రంథ ఆవిష్కరణ సమావేశానికి చిట్టి గూడూరు సంస్కృత కళాశాల ప్రధ్యాపకులు శ్రీ పరదాపారి అధ్యక్షత వహించారు.

శ్రీ వెంకట్రాయలుగారు రచించిన 'విశేష శబ్దచింతామణి' 'అంధ్రదీపిక' అనే యితర రెండు గ్రంథాలను గూడా ప్రచురించవలసిందిగా శ్రీ వాసవీసమితి వారికి డాక్టరు రాధాకృష్ణ సూచించారు. శ్రీ యం. లక్ష్మీనారాయణ వందన సమర్పణతో కార్యక్రమంముగిసింది

దీనికి ముందు కీశేశే రామమూర్తి పంతులుగారి యింటికి వెళ్ళి వారి భార్యా, పుత్రులను పరామర్శించారు. ఆ పిమ్మట అంధ్రా సెంటిఫిక్ కంపెనీ సందర్శించారు వారితో పాటు కేంద్ర మంత్రి శ్రీ గోపాల రెడ్డి, రాష్ట్ర విద్యా మంత్రి శ్రీపట్టాభి రామారావులు వారి వెంట వున్నారు. కంపెనీ వద్ద శ్రీ రామనాథ బాబు నారాయణలు స్వాగతం చెప్పారు.

ఇక్కడ నుంచి శ్రీ రాధాకృష్ణ కాకినాడ వెళ్ళారు.

కాంగోసమస్య

భద్రతాసంఘానికి హామర్షెల్డు నివేదిక

ఐక్యరాజ్యసమితి ఆగస్టు 4

కాంగోసమస్యపై భద్రతాసంఘం సమితి సాధారణ సమావేశం చేసిన ప్రధాన తీర్మానాల నన్నిటిని అమలు చేయటం జరిగిందని సమితి కార్యదర్శి హామర్షల్డు నిన్న భద్రతాసంఘానికి నివేదించారు.

సమితి అజమాయిషీలో కాంగో పార్లమెంటును సమావేశ పర్చటం అనేది ఇందులో ప్రధానమైనది.

సిరిల్ అడేలా నాయకత్వాన ఏర్పడిన కాంగో ప్రభుత్వాన్ని పార్లమెంటు ఆమోదించిందని ఆయన నివేదించారు. కాంగో మంత్రిమండలి సభ్యుల జాబితాను కూడా తన లేఖతో జతపరచారు.

ఖాళీ కానున్న న్యాయమూర్తి పదవులకుకొత్తనియామకాలు

:(o):

భారత ప్రధాన న్యాయమూర్తితో దేశ వ్యవహారాల మంత్రి సంప్రదింపులు

న్యూఢిల్లీ, ఆగస్టు 4

ఈ సంవత్సరాంతానికి రాష్ట్రాలలోని 8 మంది ప్రధాన న్యాయమూర్తులు 60 సంవత్సరాల వయస్సు నిండిన కారణాన పదవి విరమణ చేయనున్నారు అట్లే అలహాబాదు ఉన్నతన్యాయస్థానంలోనూ మూడవవంతు న్యాయమూర్తులు ఉద్యోగ విరమణ చేయనున్నారు

ఈ పరిస్థితులతో సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తుల వలె వీరికి కూడా పదవీ విరమణ కాలం 65 సంవత్సరాల వరకూ పొడిగిస్తారా అనేప్రశ్న ఉదయిస్తున్నది.

న్యాయమూర్తులుగా స్థానిక మేధావులను నియమించాలని రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయం, జాతీయ సమైక్యత దృష్ట్యా ఈ నియామకంలో ప్రాంతీయ, కులమత ప్రాతిపదికలకు వ్యక్తి చెప్పాలని కేంద్ర అధికారులు దృఢంగా భావిస్తున్నారు. కానీ యీ విషయంలో లోగడ రాష్ట్ర ముఖ్య మంత్రుల అభిప్రాయాలకు కేంద్రం తల ఒగ్గింది.

కేంద్రం సూచించిన విధంగా రాష్ట్రేతరుణ్ణి న్యాయమూర్తిగా నియమించటానికి ముఖ్యమంత్రులు అంగీకరించలేదు. న్యాయమూర్తి పదవులలో వచ్చిన ఖాళీలను బర్తీచేయటానికి ఒక రాష్ట్ర ముఖ్య మంత్రి కులం ప్రవక్తి తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వాన్ని వత్తిడి చేస్తుంటే మరొక దక్షిణాది ముఖ్య మంత్రి స్థానిక ప్రాంతీయ న్యాయవాది నియమించాలని వత్తిడి చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ విషమ పరిస్థితి లోగడ కేంద్రం ముఖ్యమంత్రులను యీ విషయాలలో సంప్రదించివారి మాటల గౌరవించటమే ప్రధాన కారణం. తద్వారా కేంద్ర ప్రభుత్వం యీ విషయంలో తేలిక కావటంజరిగింది

అన్ని రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉండటంవల్ల, పాటి కాంగ్రెసు వారేగదా అని సంప్రతించటం వల్ల యిది ఏర్పడింది. కేరళలో కమ్యూనిస్టు మంత్రివర్గంఉన్నప్పుడు అక్కడ ఈ విధమైన అవకాశం యివ్వక తన అధికారాల విషయంలో కేంద్రం గట్టిగావుండటమే జరిగింది.

న్యాయమూర్తుల నియామకంలో సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాష్ట్రపతికి లాంఛనంగా మాదించినప్పటికి, దేశ వ్యవహారాల మంత్రి వీరిని నియమిస్తారు. కాబట్టి క్రొత్తగా ఏర్పడనున్న ఖాళీలను బర్తీచేయటంలో సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి కేంద్ర వ్యవహారాల మంత్రి సమాలోచనలు జరుపనున్నట్లు తెలుస్తున్నది.

తెనాలి కళాశాలసమ్మె

:(o):

తీవ్రరూపం దాల్చిన వైనం

తెనాలి, ఆగస్టు 4

తెనాలి వి. యస్. ఆర్. కళాశాలలో మూడు రోజులనుంచీ సాగుతున్న విద్యార్థుల సమ్మె నిన్నటి నుంచీ తీవ్రరూపం దాల్చింది.

విద్యార్థులంతా రణరంగ చౌక్‌లో ఒక బహిరంగసభను ఏర్పాటుచేస్తే కాలేజి అవరణలో ప్రిన్సిపాల్ పేరెంట్సు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

నిన్న జరిగిన విద్యార్థి సభకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సభ్యుడు శ్రీ ఆర్. ఆంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీ ఆంజనేయులు ప్రసంగిస్తూ కళాశాల మేనేజిమెంటును నిశితంగా విమర్శించారు. ఈ కళాశాల తమజేబు సంస అనే దృక్పథంతో వ్యవహరిస్తున్నారని అన్నారు.

కళాశాల యాజమాన్యత్వం క్రమశిక్షణ లేని పిల్లలతో నిండినదన్నారు.

జనసంఘ నాయకుడు శ్రీ విరలీశ్వరశర్మ తన వ్యక్తిగత హోదాలో ప్రసంగిస్తూ విద్యార్థుల పహేతుకమైన కోర్కెలను బలపరుస్తామన్నారు.

విద్యార్థుల కష్టాలను వివరిస్తూ విద్యార్థి నాయకుడు శ్రీ బుచ్చయ్య చౌదరి మాట్లాడారు. మేనేజిమెంటు తరపున బయటివారి జోక్యాన్ని నిరసించారు. సమ్మెను సాగించడానికి అయన తన నిశ్చయాన్ని తెలియచేశారు.

మరో విద్యార్థి నాయకుడు శ్రీ వి. రామచంద్ర పురపాలక సంఘ సభ్యుడు శ్రీ దామర్ల సుబ్బారావు ప్రసంగించారు.

మహారాష్ట్రలో యాంత్రిక సేద్యం

:(o):

1944 నుంచీ నేటి వరకూ నష్టంమీదనే నడుస్తున్న వైనం

నాగపూర్, ఆగస్టు 4

మహారాష్ట్ర వ్యవసాయ శాఖలోని యాంత్రిక సేద్యం విభాగం 1944 లో ప్రారంభమైంది. నాటినుంచీ నేటి వరకూ నష్టాన్ని తగ్గించాలనే సంకల్పంతో మూడు సార్లు పునర్నిర్మాణం చేయటంజరిగింది. అయినా ఇంతవరకు ఇది లాభసాటిగా ఉండక పోవటమేకాక నష్టం మీదనే నడుస్తున్నదని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

1952, 1954 1955 లలో యీ విభాగాన్ని పునర్నిర్మాణం చేయటం జరిగింది వీటి ఫలితంగా నష్టాలను కొంత వరకు తగ్గించడం జరిగిందే కాని, పూర్తిగా తగ్గించడం మాత్రం జరగలేదు.

ఈ విభాగం యొక్క కార్యకలాపాలను విస్తృతం చేయాలని ఇప్పుడు ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ విభాగంలో 150 మంది పని చెస్తున్నారు. ఇంత వరకు వారిలో 64 మందిని తాత్కాలికంగామాత్రమే ఉద్యోగంలో నియమించారు వారిని కూడా శాయపు సిబ్బంది క్రిందికి తేవాలని సంకల్పిస్తున్నారు. వారందరికి ఉద్యోగాలు శాయమైతే వారిలో ఉత్సాహం కలిసి సామర్థ్యం పెరుగుతుందని భావిస్తున్నారు.

యాంత్రిక సేద్యాన్ని ప్రోత్సహించి ఆహారోత్పత్తిని అధికం చేయటానికిగాను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచీ రు. 17 లక్షలు సంపాదించింది ఈ ధనంతో రష్యా నుంచి యంత్రాలు కొనుగోలు చేస్తారు రష్యా నుంచి ట్రాక్టర్లు, బుల్ డోజర్లు క్రొత్త రకపు నాగళ్లు త్వరలోనే బొంబాయికి దిగుమతి అవుతాయి.

కొంత యంత్రి సామగ్రిని స్వదేశంలోకి కొనుగోలు చెస్తారు. మొత్తం మీద భూమిని చదును చేసేందుకు రు. 20 లక్షలు వెచ్చిస్తారు.

జర్మన్ సామ్రాజ్యవాదం తలయెత్తేప్రమాదం

:(o):

కృష్చేవ్ హెచ్చరిక

మాస్కో, ఆగస్టు 4

ప్రశ్చిమజర్మనీలో సామ్రాజ్యవాదోన్మాదం తలయెత్తే ప్రమాదం ఉన్నదంటూ. దాన్ని వారించుటకు జర్మనితో 'శాంతిసంధి' అవసరమని సోవియట్ ప్రధాని నికిటా కృష్చేవ్ నిన్న యిక్కడ హెచ్చరించారు

రష్యాలో మూడురోజులు పర్యటనకై వచ్చిన ఇటలి ప్రధాని గౌరవార్థం యిచ్చిన విందులో మాట్లాడుతూ పై విధంగా హెచ్చరించారు.

ద్వితీయ సంగ్రామ ఫలితంగా కోల్పోయిన భూభాగమంతా తమకు తిరిగి రావాలనే పైనికతత్వోన్మాదులు జర్మనీలో తలెత్తుతున్నారనీ. యీ సితిని చూస్తూ ఐరోపా ప్రజలు కూర్చోబోరనీ, అన్నారు. జర్మనీతో శాంతి ఒడంబడిక చేసుకోవటంలో యిక ఏ మాత్రం ఆలస్యం జరగడానికి వీలులేదన్నారు.

జర్లిన సమస్యను అట్లాంటిక్ రాజ్యాలకూటమి దృఢంగా, న్యాయంగా, పరిష్కరించుటకు గల మార్గాలను అన్వేషించ గలదనే ఆశాభావాన్ని అమెరికా విదేశాంగ కార్యదర్శి డీన్‌రస్క్ ప్రకటించారు

Printed by K. R Pattabhiram B.A at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K. R. Nandagopal L.M.E.E for the Proprietors "Andhra Bhoomi" Editor: P. Nageshwara Rao.

వేలం ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రభుత్వానికి చెందిన యీ క్రింద పేర్కొన్న మిగులు శకటాలను 1961 ఆగస్టు 16వ తేదీన ఉదయం 10 గంటలకు వేలం వేస్తుంది. ఇందుకొరకుగాను నియమించబడిన ప్రభుత్వ ఆక్షనీర్ వేలం నిర్వహిస్తారు

క్రమ సంఖ్య.	కార్ మేక్	రిజిస్ట్రేషన్ నెంబరు.	మోడల్
1.	ఫోర్డుకారు	ఎపిఎక్స్ 3626	1947
2.	ఫోర్డుకారు	ఎపిఎక్స్ 3638	1946-47
3.	స్టూడిబేకర్	ఎపిఎక్స్ 3629	1947
4.	స్టూడిబేకర్	ఎపిఎక్స్ 3987	1947
5.	స్టూడిబేకర్	ఎపిఎక్స్ 3991	1947
6	బ్యూక్	ఎపిఎక్స్ 8011	1947
7.	స్టాండర్డ్ వ్యాన్‌గార్డ్	ఎపిఎక్స్ 7524	1955
8.	ఓల్డు మొబైల్	ఎపిఎక్స్ 8018	1947

1. హైద్రాబాదు సైఫాబాదులోని వ. వర్క్స్, వర్క్‌షాపులు. స్టోర్లు అవరణలో ప్రభుత్వ ప్రతినిధుల సమక్షంలో యీ వేలం జరుగుతుంది.

2. వేలంలో పాడదలచిన వారు వేలం సమయంలో హైదరాబాదులోని వ వర్క్స్ వర్క్ షాపులు. స్టోర్ల జనరల్ మేనేజింటెండెంటు వద్ద రు. 500 లను బయానా మొత్తంగా డిపోజిటు చేయవలెను.

3. వేలంలో నెగ్గిన వ్యక్తి అంగీకరించబడిన మొత్తాన్ని పూర్తిగా అక్కడనే రొక్కంగా చెల్లించి శకటాన్ని భార్జి తీసుకున్న తర్వాత వర్క్ షాపు నుంచి తీసుకొని వెళవలెను.

4. వేలం జరగడానికి ముందు మూడు రోజులలో (పెలవులు మినహా) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎప్పుడైనా శకటాలను తనిఖీ చేసుకోవచ్చును. శకటాలను పైన తెలిపిన అవరణలో ఉంచుతారు.

5. వేలం అమ్మకానికి సంబంధించిన ఇతర షరతులు, నిబంధనలను యీ క్రింద సంతకం చేసిన వారి కార్యాలయం నుంచి పని దినాలలో, ఆఫీసువేళలలో తెలుసుకొనవచ్చును.

(ఎన్. జి. మాధవన్)
జనరల్ సూపరింటెండెంటు, వ వర్క్స్ వర్క్ షాపులు, స్టోర్లు, హైద్రాబాదు.

ఎగ్జెమా, అమె జామ్‌బక్ వాడేవరకూ ఈ యువతి సౌఖ్యమును భంగపర్చినది.

సి.జి. ఫ్రుట్‌హార్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్., బొంబాయి.

సోల్ ఏజంట్లు : దాదా అండ్ కో 86 నైనియప్ప నాయక్ వీధి. మద్రాసు - 8